VISALAANDHRA VIJAYAWADA Phone No. 276

4 పేజీలు ఒక అణా రిజిష్టర్డు నెం A 193

విశాలాంధ్ర

సంపుటి 5 ★ విజయవాడ: గురువారం సెప్టెంబరు 13, 1956 ★ సంచిక 204

పార్లమెంటు యెదుట శరణార్థుల ప్రదర్శన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 12

పదివేల మంది పాకిస్థానులలోపు ఆస్తి హక్కులను బదిలీ చేయడానికి ప్రభుత్వం తిరస్కరించిన పథకాన్ని నిరసిస్తూ నేడు పార్లమెంటు యెదుట సుమారు రెండువేలమంది శరణార్థులు ప్రదర్శన జరిపారు.

భాక్రానంగల్ ప్రాజెక్టుకు రు. 98½ కోట్లు అదనపు వ్యయం అంచనా

న్యూఢిల్లీ, సెప్టెంబరు 12

భాక్రా నంగల్ ప్రాజెక్టుకు రు. 76 కోట్లు అవుతుందని 1946 లో అంచనా వేశారు. దాని ఇప్పటి 173 కోట్ల 54 లక్షలు కాలాన్ని ఉంచని నీటి పారుదల, విద్యుచ్ఛక్తి శాఖల ఉపమంత్రి శ్రీ నిజలింగప్పగారు నేడు లోక్ సభలో తెలిపారు.

రు. 4 కోట్ల 70 లక్షలతో కొల్లేటిముంపు నివారణకు సమగ్రపథకం

కైకలూరులో జరిగిన కృష్ణా, పశ్చిమ గోదావరి జిల్లాల శాసనసభ్యుల సమావేశంలో ఇంజనీర్ల వివరణ

ముఖ్యమంత్రి శ్రీ గోపాలరెడ్డి, ఉపముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగార్ల సమక్షాన చర్చ

(విశాలాంధ్ర విలేఖరి)

కైకలూరు, సెప్టెంబరు 12

రు. 4 కోట్ల 70 లక్షలు వ్యయం కాగల కొల్లేటి ముంపు నివారణ సమగ్ర పథకాన్ని నిన్న కృష్ణాజిల్లా, పశ్చిమ గోదావరిజిల్లాల శాసనసభ్యులు ఇక్కడ సమావేశమై చర్చించారు. సమావేశానికి ముఖ్యమంత్రి శ్రీ గోపాలరెడ్డి, ఉపముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి, చీఫ్ ఇంజనీరు శ్రీ ఎల్. వెంకట కృష్ణయ్యరు, తదితర పి. డబ్ల్యు. డి. ఉద్యోగులు హాజరయ్యారు.

అడిషనల్ చీఫ్ ఇంజనీరు శ్రీ జి. ఎ. నరసింహారావుగారు పథకాన్ని వివరిస్తూ బుడమేరు రిజర్వాయరు, డైవర్షన్, కరకట్టల నిర్మాణం, తమ్మిలేరు, ఎర్రకాల్వలపై రిజర్వాయర్లు, ఉప్పుటేరును వెడల్పు చేయడంతో కొల్లేటి ముంపు నివారణ సమగ్రపథకం అవుతుందనీ, ఇందువలన కొల్లేరులో 3¼ అడుగుల నీరుతగ్గి 70 వేల ఎకరాల్లో మొదటి పంటకు అవకాశం కల్గుతుందనీ అన్నారు.

వివిధ ప్రజాసంస్థల ప్రతినిధులూ సమావేశంలో పాల్గొన్నారు. ఉపముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు పథకం ప్రారంభిస్తూ రెండవ పంచవర్ష ప్రణాళికాలంలో ఆంధ్రరాష్ట్రంలో ముంపునివారణ స్కీములకు 8 కోట్ల 80 లక్షల కేంద్ర ప్రభుత్వం యిస్తుందన్నారు. కొల్లేరుపై సమగ్రమైన ముంపు నివారణ పథకాన్ని అమలు జరపాలంటే 4 కోట్ల 70 లక్షలు అవుతుందన్నారు. ఈ సమస్య అనేక సంవత్సరాలనుంచి అపరిష్కృతంగా ఉన్నప్పటికీ, వివిధ స్కీముల విడివిడిగా చ్ఛించటం జరుగుతున్నదనీ, వీటినన్నిటిని కలిపి సమగ్ర దృక్పథంతో యెప్పుడూ చ్ఛించలేదనీ విశదపర్చారు. శాసనసభ్యులు సమగ్రంగా ఆలోచించి సూచనలియ్యాలని కోరారు.

అడిషనల్ చీఫ్ ఇంజనీరు వివేదిక

అడిషనల్ చీఫ్ ఇంజనీరు జి. ఎ నరసింహారావుగారు కొల్లేటి ముంపు నివారణ సమగ్రపథకాన్ని వివరించుతూ యిలా అన్నారు:

"కొల్లేటిలో సామాన్యంగా సముద్ర మట్టానికైనా 6 అడుగుల నీరు ఉంటుంది. ఇది 230 చదరపు మైళ్ళు వ్యాపించియుండి వరదలకాలంలో నీటిమట్టం 8 అడుగులకు పెరుగుతుంది. అప్పుడు 285 చదరపు మైళ్ళకు వ్యాపి యుండి. విపరీతంగా వరదలు వచ్చిన సంవత్సరాలలో నీటి మట్టం 9 నుండి 10 అడుగుల వరకు వస్తూ టుంది. కొల్లేటిముంపు అరికట్టడానికి బుడమేరుపైన రిజర్వాయరు, డైవర్షన్ కరకట్టలు నిర్మించాలి; తమ్మిలేరుపై రిజర్వాయరు కట్టాలి; ఎర్రకాల్వపై రిజర్వాయర్లు నిర్మించాలి; ఉప్పుటేరును వెడల్పుచేయాలి. ఈ పథకాలను అమలు జరిపితే కొల్లేటిలో 3¼ అడుగుల నీరు తగ్గుతుంది. దానివలన కొల్లేటిలో 70,000 ఎకరాల్లో మొదటి పంటకు అవకాశం కలుగుతుంది. బుడమేటి వరదలో ప్రధానమైన భాగాన్ని కొల్లేటికి రాకుండా కృష్ణలోకి మళ్లించటానికి అవకాశముంది. కాని మీ తాగునీటి అవసరాలకు అటుకంటి అవకాశం లేదు.

బుడమేరు రిజర్వాయరు

బుడమేరుపై రిజర్వాయరు కట్టడం, డైవర్షన్ కాలువ త్రవ్వటం చేస్తే మొత్తంలో 60% వరద నీరు కృష్ణలోకి వెళుతుంది. కొల్లేటిలో 1½ అడుగు నీరు తగ్గుతుంది. 30,000 ఎకరాలు మొదటి పంటకు వీలు కలుగుతుంది. డైవర్షన్ జరుగుచున్నంత ఉండే ముంపును కరకట్టలు నూటికి నలభైశాతం కొల్లేటికి వస్తుంది. కరకట్టలు నిర్మిస్తే 25,000 ఎకరాలకుకూడ ముంపుప్రమాదంలేకుండా పోతుంది. ప్రస్తుతం బెజవాడ, గన్నవరం, గుడివాడ, కైకలూరు తాలూకాలలో 50,000 ఎకరాలు ముంపు ప్రమాదానికి గురి అవుతున్నాయి. సమగ్ర పథకంద్వారా పూర్తి నివారణ జరుగుతుంది. డైవర్షను కాలువను గురించి పొరపాటు అభిప్రాయాలున్నవి. కృష్ణపొంగితే కృష్ణ నీరు కాలువలోకి ప్రవహించుతుందనేది పొరపాటు. కృష్ణానది 28 అడుగులు వచ్చినా డైవర్షను కాలువ పనిచేస్తుంది. అడ్డివిధంగా కాల్వనిర్మాణము జరుగుతుంది. బుడమేరుపై ముంపు నివారణ సమగ్ర పథకాన్ని అమలు జరపటానికి 160 లక్షలవుతుంది. రిజర్వాయరు నీరుపొదలకు ఉపయోగించు కోనుటకు అదనంగా 22 లక్షలు ఖర్చు అవుతుంది. 13 వేల ఎకరాలు సాగుకు ఉపయోగపడుతుంది.

తమ్మిలేరు, ఎర్రకాల్వ రిజర్వాయరు

తమ్మిలేరుపై రిజర్వాయరు నిర్మించటానికి 88 లక్షలు ఖర్చు అవుతుంది. 16,000 ఎకరాలకు కొత్తగా నీరు సర

(మిగతా 2 వ పేజీలో)

అక్టోబరు 15 నుండి ఆంధ్ర కార్యాలయాల తరలింపు ప్రారంభం

కర్నూలు, సెప్టెంబరు 12

అక్టోబరు 15 వ తేదీనుండి హైదరాబాదు ఆంధ్ర కార్యాలయాల తరలింపు ప్రారంభిమవుతుందని నేడిక్కడ కళా వెంకట్రావుగారు వెల్లడించారు. రాష్ట్ర ప్రజా ఆరోగ్య సుపాసభలో మాట్లాడుతూ అక్టోబరు 15 నుండి ఇక్కడ ఆఫీసులు, హైస్కూలు ఏమీ ఉండవు కనుక ఇంచుమించు పని ఏమీ జరగక పోవచ్చునని, ఎవరెన్ని విజ్ఞప్తులు, మెమొరాండాలు పంపినా లాభంలేదని అన్నారు. వి. వి.

ద్వితీయ పంచవర్ష ప్రణాళిక కాలంలో దక్షిణ రైల్వే ఉద్యోగులు యిండ్లకు 5 కోట్లు వెచ్చిస్తారట.

ఎట్టి దురాక్రమణదారునైనా నిరోధించ గలశక్తిమంతులు నేటిశాంతికాముకులు

మాస్కో బహిరంగసభలో వొరోషిలోవ్ ఉద్ఘాటన

లండన్, సెప్టెంబరు 11

"విశ్వమానవ జాతిలో అత్యధికభాగం నేడు శాంతిని వాంఛిస్తూంది. అయితే, యుద్ధ ప్రయత్నాలను ఇంకా వదిలి పెట్టకుండా ఉన్నవారు కొందరు లేక పోలేదు. కాని, ఈనాడు శాంతికాముక ప్రజలు ఎటువంటి దురాక్రమణ దారునయినా సరే, ఎప్పుడైనా సరే నిరోధించగలశక్తి సంపన్నులు," అని సోవియట్ అధ్యక్షులు క్లిమెంట్ వొరోషిలోవ్ ఈవేళ మాస్కోలో ఒక బహిరంగసభలో ప్రసంగిస్తూ అన్నారు.

ప్రస్తుతం సోవియట్‌లో వున్న ఇండొనేషియా అధ్యక్షులు డాక్టర్ సోకర్నో గౌరవార్థం సోవియట్ - ఇండొనేషియా మైత్రీ సభగా ఈ సభను ఏర్పాటు చేశారని మాస్కో రేడియో తెలిపింది. డాక్టర్ సోకర్నో, ఇండొనేషియా విదేశాంగమంత్రి అబ్దుల్‌గని, సోవియట్ అగ్ర నాయకులూ ఈ సభలో పాల్గొన్నారు. ఈ సభ దృశ్యాలనూ, ప్రసంగాలనూ మాస్కో టెలివిజన్‌లో కూడా ప్రసారం చేశారు.

వొరోషిలోవ్ ఇంకా ఇలా అన్నారు:

"ఒక ముఖ్యవిషయం నేడు ప్రపంచంలో అందరికీ సుస్పష్టం. వలస బానిసత్వపు సంకెళ్లను ఛేదించుకొని విముక్తినిపొందిన ప్రజలందరూకూడా, ప్రపంచమంతటినుండి ఆ వలస విధానాన్ని నిశ్శేషంగా నిర్మూలించేంతవరకు అవిరామ పోరాటం సాగించేందుకు దీక్ష పూనారనేది సుస్పష్టం.

"ముందు తరాలవారు నేటి మన రోజులను ఆప్యాయంగా జ్ఞాపకం ఉంచుకుంటారు. కాని అది కొందరి కత్తిగుళ్లింపులూ, అణుబాంబు పెరిగింపులూ జరిగినందుకుకాదు. ఈ రోజుల్లో అనేక దేశాల ప్రజల పట్టుదలతో కృషిచేసి సరి సమానత్వాన్నీ, స్నేహపూర్వక సహకార సంబంధాలనూ సాధించినందుకే వారు ఈ కాలాన్ని జ్ఞాపకం ఉంచుకుంటారు."

ఇండొనేషియాఅధ్యక్షుడుసోకర్నో ప్రసంగిస్తూ, "వలసవిధానాన్ని ఇండొనేషియాప్రజలు తీవ్రంగాఅసహ్యించుకొంటున్నారు"ని అన్నారు.

ఆ వలస విధానాన్ని ప్రోత్సహించి పోరాడే ఇండొనేషియా ప్రజలు జాతీయ స్వాతంత్ర్యాన్ని సాధించుకున్నాము. నేటికీ ఆ వలస విధానానికి వ్యతిరేకంగా పోరాటం కొనసాగిస్తూనే ఉన్నాము.

"ప్రపంచంలో శాంతి భద్రతలకు విలువ ఇచ్చేవారంతా తమ శక్తులను మరింత సంఘటిత పరచుకొని, అప్రమత్తతను ఇంకా పెంచుకోవాలి," అని ఆయన హెచ్చరించారు.

ఇండొనేషియా రష్యా సహకారం

ఉభయ దేశాల సంయుక్త ప్రకటన

లండన్, సెప్టెంబరు 11

తమ ఉభయదేశాలమధ్య వర్తక, సాంకేతికాభివృద్ధి మొదలయ్యిన విషయాల్లో సరిసమానత్వం, పరస్పర లాభాల ప్రాతిపదికపై సహకారం పెంపుకొనేందుకు సోవియట్, ఇండొనేషియా ప్రభుత్వాలకు అంగీకారం కుదిరింది.

కొన్నాళ్లుగా సోవియటులో పర్యటించిన ఇండొనేషియా అధ్యక్షుడు డాక్టరు సోకర్నో, విదేశాంగమంత్రి అబ్దుల్‌గని, సోవియటు నాయకులతో జరిపిన సంభాషణల ఫలితంగా ఈ అంగీకారం కుదిరింది.

ఈ అంగీకారాన్ని పొందుపరుస్తూ నేడు సోవియట్ - ఇండొనేషియా సంయుక్త ప్రకటన వెలువడిందని మాస్కో రేడియో తెలిపింది.

సూయజ్ సమస్య శాంతియుత మార్గాలద్వారానే పరిష్కారం కావాలని ఉభయ దేశాలవారూ ఈ ప్రకటనలో నొక్కి చెప్పారు. అంతేగాదు, "ఈజిప్టు పార్శ్వభాగాలను, ప్రతిష్టంభన పూర్తిగా గుర్తించడం ఈ పరిష్కారానికి ప్రాతిపదిక కావాలి" అనికూడా స్పష్టంచేశారు.

సోవియట్ - ఇండొనేషియాల పరస్పర సహకారం గురించి ఇంకా ఇలా అన్నారు:

"ఉభయదేశాల మధ్య ఆర్థిక, సాంకేతిక సహకారం విషయాన్ని ప్రస్తుతం జకార్తాలో సాగుతున్న సంప్రతింపులు ఫలించి త్వరలో నే ఒడంబడిక తుదరూపు కలదనీ, ఇండొనేషియాకు సోవియట్ అప్పులు ఇచ్చేందుకూ, సోవియటుకు ఇండొనేషియా ముడిపదార్థాలను సప్లయి చేయడానికీ ఆ ఒడంబడిక ద్వారా అవకాశాలు కలుగగలవనీ ఉభయపక్షాలూ దృఢ విశ్వాసం ప్రకటించారు."

పంచశీలాలకు తమ పూర్తి ఆమోదాన్ని ఉభయదేశాల నాయకులూ ఈ ప్రకటనలో మరొకసారి వ్యక్తం చేశారు.

ప్రభుత్వ భీమా పథకం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 11

ఉద్యోగుల ప్రభుత్వ భీమా పథకాన్ని తిరువాన్కూర్ - కొచ్చిన్ రాష్ట్రంలోని అయిదు పట్టణాలకు విస్తరింపజేయడంతో సెప్టెంబరు 15 వ తేదీనుండి భారతదేశంలో మరో 80 వేలమంది ఉద్యోగులు భీమా సౌకర్యాన్ని పొందగలరని తెలుపుతూ నేడొక పత్రికా ప్రకటన వెలువడింది.

10 లక్షల 50 వేలమంది ఉద్యోగులు ఈ భీమా సౌకర్యాన్ని పొందుతున్నారు.

ఈజిప్టుపై బలప్రయోగానికి బ్రిటన్, ఫ్రాన్సులకు హక్కు

కొన్ని పరిస్థితులలో ఉంటుందని ఐసెన్‌హోవర్ ప్రకటన

ఐ. రా. స. లో సూయజ్ సమస్య చర్చకు రాగలదట

వాషింగ్టన్, సెప్టెంబరు 11

సూయజ్ సమస్యను శాంతియుతంగా పరిష్కరించేందుకు గల మార్గాలన్నీ కూడా నిష్ప్రయోజన మయితే, ఈజిప్టు ఏదైనా దురాక్రమణ చర్యకు ఒడిగట్టినట్లయితే సూయజ్ కాలువను తెరచి వుంచడంకోసం బలప్రయోగం చేయడానికి బ్రిటన్, ఫ్రాన్సులకు గల హక్కును అమెరికా ప్రభుత్వం గుర్తిస్తుంది అని ఐసెన్‌హోవర్ ఈవేళ ఒక విలేఖరుల సమావేశంలో స్పష్టం చేశారు.

సూయజ్ సమస్యను పరిష్కరించేందుకు బ్రిటను, ఫ్రాన్సులు చివరకు బలప్రయోగానికి పూనుకుంటే అమెరికా వాటిని బలపరుస్తుందా అన్న ప్రశ్నకు జవాబు చెబుతూ ఐసెన్‌హోవర్ ఈ విషయం తెలిపారు.

అయితే ప్రస్తుత పరిస్థితులలో సూయజ్ సమస్య విషయమై అమెరికా ఏలాంటి సైనిక చర్యలను తలపెట్టదన్నారు.

ఐ. రా. స. కు దభలు

బలప్రయోగం జరగడానికి ముందు సూయజ్ సమస్యను ఐ. రా. స. ఎదుట పెడతారనేది ఖాయమని అన్నారు. అయితే అది ఎప్పుడో చెప్పలేనన్నారు.

అమెరికా కాంగ్రెసు (శాసనసభ) ఏదైనా యుద్ధం ప్రకటిస్తేతప్ప తాను అధ్యక్షునిగా ఉన్నంతకాలం అమెరికా ఎన్నడూ ఎవరితోనూ యుద్ధం పెట్టుకోదని ఐసెన్‌హోవర్ అన్నారు.

అందుకు ఒకే ఒక్క మినహాయింపు ఉంటుందన్నారు. అమెరికాపై ఎవరైనా హఠాత్తుగా దాడిచేసి, ఆత్మరక్షణకు అవశ్యకతను కల్పించే పరిస్థితే ఆ ఏకైక మినహాయింపు అని వివరించారు.

సూయజ్ గురించి చెబుతూ ఇలా అన్నారు.

"సూయజ్ కాలువ సమస్యను శాంతియుతంగా పరిష్కరించేందుకు గల మార్గాలన్నీ నిష్ప్రయోజన మయిన మీదట, కాలువను శాంతియుతంగా వినియోగించడానికి అటుకంటి కలిగిస్తూ ఈజిప్టు ఏదైనా దురాక్రమణ చర్యకు ఒడిగట్టిన పరిస్థితుల్లో, దూరకే ప్రయాణం చేయడం మాత్రమేకాక, అవసరమయితే బలం ప్రయోగించి అయినాసరే కాలువను ఉపయోగించుకోవడం తప్ప బ్రిటన్, ఫ్రాన్సులకు వేరేమార్గం వుండదని అమెరికా గుర్తిస్తుంది."

ఏప్పుడు ఏమయినా జరగవచ్చున్నారు. సమస్యా పరిష్కారానికి వీలయిన మార్గాలన్నిటిని గురించి అమెరికా ప్రభుత్వం ఇతర దేశాలతో ఆలోచిస్తున్నదని చెప్పడం మినహా, ఇటువంటి పరిస్థితుల్లో తానేమీ చెప్పలేనన్నారు.

సూయజ్ కాలువలో ఇప్పుడు పని చేస్తున్న విదేశ పైలట్ నావికులు రాజీనామా ఇచ్చివేసి, కాలువలో నౌకల రాకపోకలకు అటుకంటి కలిగించినా, లేదా నౌకల ప్రయాణాన్ని మందగింపజేసినా బ్రిటన్, ఫ్రాన్సులు పనాన్ని ప్రయోగించేందుకు హక్కు ఉందంటారా అని విలేఖరులు అడిగారు.

ఐసెన్‌హోవర్ జవాబుచెప్పుతూ, సూయజ్ కాలువలో నౌకా యాన స్వేచ్ఛకు 1888 వ సంవత్సరపు ఒడంబడిక హామీఇస్తూందన్నారు. ఈ విషయంలో ఈజిప్టుతో సహకరించేందుకు పద్ధతులను కూడా ఆ ఒడంబడిక నిర్దేశించిందన్నారు. ప్రశ్నలో ఉదహరించిన సందర్భాన్లో తీసిన చర్యలు తీసుకోడానికీ, ఈజిప్టుతో సంప్రతించేందుకూ బ్రిటన్ ఫ్రాన్సులకు హక్కు ఉన్నదన్నారు. అంతేగాని అటువంటి సందర్భంలో బలప్రయోగానికి వాటికి హక్కు ఉందన్నారు.

మెంజీస్ చర్చల వైఫల్యంవల్ల ఏర్పడిన ప్రతిష్టంభనను గురించి ఏమంటారని ఆరంభంలోనే విలేఖరులు అడిగారు.

ఈ తగాదాను శాంతియుతంగా పరిష్కరించడమే అమెరికా లక్ష్యమని ఐసెన్‌హోవర్ జవాబుచెప్పారు.

ఈజిప్టుపై దాడి జరిగితే అరబ్బుల ప్రతిఘటన

తథ్యమని నాజర్ హెచ్చరిక

కైరో, సెప్టెంబరు 11

సూయజ్ సమస్యపై ఈజిప్టుమీద దాడి జరిగినట్లయితే, అట్లాంటిక్‌నుండి హిందూమహాసముద్రం వరకు దాని ప్రభావం సోకుతుందనీ, అరబ్ దేశాలన్నీ తక్షణం ఈజిప్టుకు బాసటగా వస్తాయనీ అధ్యక్షుడు నాజర్ స్పష్టం చేశారు.

"ఆఫ్రో మెరినీ" అనే గ్రీక్ పత్రికకు నాజర్ ఇచ్చిన ఇంటర్వ్యూ నేడు ప్రకటించబడింది. పాతసూయజ్ కంపెనీ వలస ఆధిపత్యానికి అభిమాన అవశేషమని కాలువపై సమిష్టి అంతర్జాతీయ అజమాయిషీకి ఈజిప్టు ఎన్నడూ అంగీకరించబోదని నాజర్ పలుకుతున్నదని నాజర్ అభిప్రాయపడినట్లు తెలిబుచ్చారు.

మధ్యధరా సముద్రంలో ఆంగ్లో-ఫ్రెంచి సైనిక సన్నాహాలను గురించి ఒక ప్రశ్నకు సమాధానం చెబుతూ "ఎట్టి అవాంతరాలకైనా మేము సంసిద్ధమవుతున్నాం" అని అన్నారు.

పశ్చిమప్రాచ్యంలో ప్రెంచి సేనల ఉనికినిగురించి ప్రస్తావిస్తూ "వీటిలక్ష్యం రెండువిధాలుగా వుందని నే ననుకుంటున్నాను. ఒకవైపు, పాశ్చాత్య రాజ్యాలకు సైనికస్థావరంగా ప్రెస్ కీలక ప్రాధాన్యతను తుడుపుపర్చాలని వారుఅభిప్రాయపడుతున్నారు. రెండవవైపు, సూయజ్ కాలువను కబళించడానికి, సైనిక సన్నాహాలను అవి సూచిస్తున్నాయి" అని అన్నారు.

మరొక ప్రశ్నకు జవాబిస్తూ నాజర్ ఇలా చెప్పారు: "ప్రెస్ సమస్యపై ఈజిప్టు ప్రభుత్వమూ, ప్రజలూ, నేనూ, ఎల్లప్పుడూ గ్రీస్‌కే బలపరుస్తూ వచ్చాం. గ్రీస్ విజయం లభించేవరకూబలపరుస్తూనేవుంటాం."

ప్రెస్ సమస్యను మరొకసారి విశ్వరాజ్యసమితి ఎదుట లేవనెత్తడం గ్రీసు అభిప్రాయాన్ని బలపరచడం ఉపకరించలేదన్నారు.

ఐసెన్‌హోవర్‌తో మెంజీస్ చర్చలు జరుపుతాడట

లండన్, సెప్టెంబరు 11

తాను స్వదేశం తిరిగి వెళ్ళేటప్పుడు ఐసెన్‌హోవర్, డల్లెస్‌లతో సంభాషణలు జరపగలనని ఆస్ట్రేలియా ప్రధాని రాబర్ట్ మెంజీస్ నేడిక్కడ చెప్పారు. గురువారం పాయంత్రం తాను లండన్‌నుంచి బయలుదేరుతానని, ఒకరోజు వాషింగ్టన్‌లో వుంటానని అన్నారు.

సూయజ్ సమస్య అత్యవసరమైన చర్చలు జరపదగిన సమస్యకాదని తాను అభిప్రాయపడుతున్నానన్నారు. అయితే యుద్ధం వస్తుందని మీరుసూచించడంలేదుగదా అని ఒకరు ప్రశ్నించగా, "నేను ఏ సూచనా చేయడంలేదు మేము ఎంతో వ్యాయమైన ప్రతిపాదన చేశాం. అది తిరస్కరించబడింది" అని అన్నారు.

ఈజిప్టు అధ్యక్షుడు నాజర్ ఆర్భాటంచేసే మనిషి కాదని, చర్చలన్నీ ప్రశాంతమైన వాతావరణంలో జరిగాయని మెంజీస్ అన్నారు. ఇంతకంటే చక్కటి వాతావరణంలో సమావేశాలు జరపడం ఊహించలేకున్నారు.

పాకిస్తాన్‌లో అవామీలీగ్, రిపబ్లికన్‌పార్టీల మిశ్రమ ప్రభుత్వం: సుహ్రావర్దీచే ప్రమాణస్వీకారం

కరాచీ, సెప్టెంబరు 12

అవామీలీగ్ నాయకుడయిన హెచ్. యస్. సుహ్రావర్దీ నాయకత్వాన పాకిస్తాన్‌లో అవామీలీగ్, రిపబ్లికన్ పార్టీల మిశ్రమ మంత్రివర్గం ఏర్పడింది. కొత్త ప్రధాని సుహ్రావర్దీ నేడు ప్రమాణ స్వీకారం చేశారు.

ఈ మిశ్రమ మంత్రివర్గంలో తమ పార్టీ బేరంకు తామేలాంటి మనుషులు పెట్టలేదని రిపబ్లికన్‌పార్టీ నాయకులూ, పశ్చిమపాకిస్తాన్ ముఖ్యమంత్రియయిన డాక్టరుఖాన్ సాహెబ్ పత్రికా విలేఖరులతో నిన్న అన్నారు. "రిపబ్లికన్ పార్టీ, అవామీలీగులు వికట్యిం స్వరంపూర్ణమయింద"న్నారు.

ఈ సుహ్రావర్దీ 1949 ముస్లింలీగ్‌నుండి వైదొలగి, అవామీలీగ్‌ను స్థాపించారు. వీరు ఏ యే శాఖలు నిర్వహిస్తారో తరువాత ప్రకటిస్తారు.

పాకిస్తాన్ శాసనసభలో తూర్పు పాకిస్తాన్‌కు చెందిన 20 మంది సభ్యులు సుహ్రావర్దీని బలపరుస్తారు. వీరిలో 15 మందిఅవామీలీగ్లు, ఏడుగురు మైనారిటీవర్గాలవారు, రిపబ్లికన్ పార్టీకి శాసనసభలో మొత్తం 80 మంది సభ్యులున్నారు. సుహ్రావర్దీ మంత్రివర్గంలో మైనారిటీలకు తప్పక ప్రాతినిధ్యముంటుందని భావిస్తున్నారు.

పాకిస్తాన్ నిర్మాణం తర్వాత సుహ్రావర్దీ మరక ప్రధానమంత్రి అవుతారు. ముస్లింలీగ్ పెట్టి ముందటిపార్టీ కేంద్ర ప్రభుత్వంనుంచి నిష్క్రమించారు.

నిక్ పార్టీవారు. వీరు ఏ యే శాఖలు నిర్వహిస్తారో తరువాత ప్రకటిస్తారు.

పాకిస్తాన్ శాసనసభలో తూర్పు పాకిస్తాన్‌కు చెందిన 20 మంది సభ్యులు సుహ్రావర్దీని బలపరుస్తారు. వీరిలో 15 మందిఅవామీలీగ్లు, ఏడుగురు మైనారిటీవర్గాలవారు, రిపబ్లికన్ పార్టీకి శాసనసభలో మొత్తం 80 మంది సభ్యులున్నారు. సుహ్రావర్దీ మంత్రివర్గంలో మైనారిటీలకు తప్పక ప్రాతినిధ్యముంటుందని భావిస్తున్నారు.

1956 సెప్టెంబరు 13 గురువారం
దుర్ముఖినామ సంవత్సర
భాద్రపద శుద్ధ
నవమి రా. 8-42
మూల రా. 6-30
ఉత్తర కాస్త ప్రవేశం

విశాలాంధ్ర

గురువారం 13-9-56

సామ్రాజ్యవాదుల తలపొగరు

'పైపక్కర పరిస్థితి' ఏర్పడిందంటూ బ్రిటిష్ - ఫ్రెంచి ప్రధానులు సంయుక్త ప్రకటన చేశారు. కెయినోరాయబారాలు విఫలమైమెంజిస్ తిరిగివచ్చాక, బ్రిటిష్ - ఫ్రెంచి పాలకులు లండన్‌లో సమావేశమై మంతనాలు జరిపిన అనంతరం ఈ ప్రకటన వెలువడింది.

దీనితోపాటు సూయజ్ కాలువ నిర్వహణలో పాల్గొంటున్న వుద్యోగులను ఉపసంహరించుకుంటామని బెదరించుతూ, బ్రిటిషు - ఫ్రెంచి గుత్తవ్యాపారుల ఆధీనంలోవున్న పాత సూయజ్ కంపెనీ ప్రకటించింది.

పై ప్రకటన జరిగిన కొలది గంటలకే బ్రిటిష్ - ఫ్రెంచి పాలకులకు మద్దతిస్తూ వాషింగ్టన్ నుండి అమెరికా అధ్యక్షుడు ఐసెన్ హోవర్ మరొక ప్రకటన చేశారు. శాంతియుత పద్ధతుల ద్వారా పరిష్కారం కాకపోతే కాలువ ముగిశాక, "సూయజ్ కాలువను తెరచి వుంచేందుకు బలప్రయోగం చేసే హక్కు- బ్రిటిషు-ఫ్రెంచి ప్రభుత్వాలకుఉన్నదని" అమెరికా ప్రభుత్వం గుర్తించుతోందని ఐసెన్‌హోవర్ ప్రకటించారు.

ఈ మూడు ప్రకటనలుకూడ సామ్రాజ్యవాదుల దురహంకారాన్ని, బెదరింపు మనస్తత్వాన్ని తేటతెల్లం చేస్తున్నాయి. వందలాది యేళ్ళుగా వలసదేశాలపై పెత్తనం చెలాయించుతున్న బ్రిటిష్-ఫ్రెంచి పాలకులకు, సూయజ్ కాలువను ఈజిప్ట్ జాతీయం చేయడం, కంటగింపుగా వుంది. ఒక్కవైపున మెంజిస్‌ను రాయబారాలు నడపడానికి పంపి, రెండోవైపున బెదరింపుగా సైన్య సమీకరణకు పూనుకున్నారు.

ఈజిప్ట్ సర్వం సహాధికారానికి జాతీయ గౌరవానికి భిన్నమైన మెంజిస్ కమిటీ సూచనలను ఈజిప్ట్ అధ్యక్షుడు కర్నల్ నాజర్ నిరాకరించారు. సంప్రతింపులద్వారా ఈ సమస్యను శాంతియుతంగా పరిష్కరించడానికి విస్తృత సమావేశం జరపటం మంచిదని 68 దేశాలకు, విశ్వరాజ్య సమితి కార్యదర్శికి ఈజిప్ట్ ప్రభుత్వం ఆహ్వానాలు పంపింది. తద్వారా శాంతియుత పరిష్కారానికి ఈజిప్ట్ ప్రభుత్వం తన సన్నద్ధతను తెలియజేసింది.

వాస్తవ మిలా వుండగా "తమ ప్రతిపాదనలపై చర్చలకు కర్నల్ నాజర్ నిరాకరించడం వల్ల విపత్కర పరిస్థితులు" ఏర్పడ్డాయని బ్రిటిష్ - ఫ్రెంచి ప్రధానులు ప్రకటించటం క్షంతవ్యంకాదు. బలం చూపి బెదరించే విధానాలే మెంజిస్ రాయబారాలు విఫలమవడానికి కారణం. దీనా బ్రిటిష్-ఫ్రెంచి సామ్రాజ్యవాదులు తమ బెదరింపులను కొనసాగిస్తున్నారు.

కాలువ నిర్వహణలో పాల్గొంటున్న తమ ఉద్యోగులను వుపసంహరించుకొంటామని బెదరించుతూ, దుష్ప్రచారాలను సమీకరించుతూ కాలువకు కాలు దువ్వుతున్నారు.

దీనికితోడు బ్రిటిష్ - ఫ్రాంసులకు 'బలప్రయోగం చేసే హక్కు- వుందని' గుర్తిస్తూ అమెరికా అధ్యక్షుడు ప్రకటించడం అగ్నిమీద ఆజ్యం పోసినట్లవుతుంది. పశ్చిమ దేశాల సామ్రాజ్యవాదులంతా తోడుదొంగలే. చిన్న దేశాల సర్వం సహాధికారాన్ని అణచివేయడానికి చేతులు కలపడంలో వెనుకాడరనీ, సమయంకోరకు వేచివున్నారనీ ద్యోతకమవుతుంది.

ఐతే ఆసియా - ఆఫ్రికా దేశాల ప్రజలు నేడు చైతన్యవంతులు. సామ్రాజ్యవాదుల నిరంకుశ పెత్తనం కొనసాగే రోజులు గతించాయి.

కర్నల్ నాజర్ ప్రకటించినట్లుగా సామ్రాజ్యవాదులు కయ్యానికి దిగితే అట్లాంటిక్ నుండి - హిందూమహాసముద్రం వరకూ వున్న ఆసియా-ఆఫ్రికా దేశాల ప్రజలంతా ఈజిప్టుకు అండగా నిలుస్తారు. ఈజిప్టుపై దాడిని తమ దేశంపై దాడిగా భావించుతామని సిరియా ప్రభుత్వం ఫ్రెంచి సామ్రాజ్యవాదులకు అప్పుడే హెచ్చరిక చేసింది. అదేవిధంగా అరబ్ దేశాలన్నీ ఈజిప్టును బలపరుస్తాయనడంలో సందేహంలేదు.

సోవియట్ అధ్యక్షులు బుల్గానిన్, క్రుశ్చేవ్, ఇండోనేషియా అధ్యక్షుడు సోకర్నో కలసి చేసిన ప్రకటనలో చెప్పినట్లుగా 'ప్రపంచ మానవాళిలో అత్యధిక సంఖ్యాకులు నేడు శాంతిని కోరుతున్నారు; కాని కొలది మంది యుద్ధోన్మాదులు తమ దురాక్రమణ పథకాలను పట్టుకు వ్రేళ్లాడుతున్నారు.'

అందుచేత సామ్రాజ్యవాదుల కుటిల యత్నాలను ఓడించవలసిన బాధ్యత ప్రపంచ శాంతి కాముకు లందరిపైనా వుంది. ఈజిప్టు సూచించినట్లుగా విస్తృత సమావేశం జరిపి సూయజ్ సమస్యను శాంతియుతంగా పరిష్కరించుకోవాలిసి వుంటుంది. భారత ప్రభుత్వం ఈ విషయమై దృఢవతో ముందుకు వస్తుందని ప్రజలంతా ఆశించుతున్నారు.

విజయవాడనుంచి ఉత్తమ నాటికలు

ప్రసారం చేయబడుతున్నాయని శ్రీ మధుర్ ప్రకటన

విజయవాడ, సెప్టెంబరు 12

నవంబరు 1 వ తేదీన ఆంధ్రప్రదేశ్ ఏర్పడడానికి పూర్వమే విజయవాడ రేడియో కేంద్రంలో 20 కిలోవాట్ల మీడియం వేవ్ ట్రాన్స్‌మిటర్‌ను స్థాపించడం జరుగుతుంది.

ఈ విషయాన్ని మొన్న భారత ప్రభుత్వ ప్రసారశాఖ డైరక్టరు శ్రీ జె. సి. మధుర్ పత్రికావిలేఖరులతో చెప్పారు.

ఈ ట్రాన్స్‌మిటరును విజయవాడకు 15 మైళ్ళలో వున్న నందిగామలో వెడతారు దాని కొరకు నిర్మించబడుతున్న భవనం ఇంకమీద పూర్తి అయింది.

విజయవాడ కేంద్రం నుంచి ప్రసారం చేయబడే నాటకాలు తెలుగులోని కేంద్రాలన్నిటినుంచీ వచ్చేవానిలో ఉత్తమంగా వుంటున్నాయనీ, వానిని రికార్డుచేసి ఇతరభాషలలో వ్యాఖ్యానం చేయిస్తూ ఇతర కేంద్రాలనుంచి ప్రసారంచేస్తేబాగుంటుందని భావిస్తున్నామన్నారు. ఇప్పటికేకొన్ని తెలుగునాటకాలను ఇతర భాషలలోకి అనువదించి ప్రసారం చేస్తున్నారని కూడా ఆయన అన్నారు.

ప్రభుత్వోద్యోగులకు జీతాల పెంపుదల

ఫలితంగా ఆంధ్రప్రదేశ్‌లో బడ్జెట్ లోటు పెరుగుతుందని శ్రీ కళా వెంకట్రావుగారి వివరణ

కర్నూలు, సెప్టెంబరు 12

ఆంధ్ర తెలంగాణాలను ఏకంచేసి ఆంధ్రప్రదేశ్ ఏర్పరచిన తర్వాత ప్రభుత్వోద్యోగుల జీతాలను సాచ్చించక తప్పేట్టు లేదని ఆంధ్ర ప్రణాళికా మంత్రి శ్రీ కళా వెంకట్రావుగారు నేడిక్కడన్నారు.

ఆంధ్రరాష్ట్ర ద్వితీయప్రణాళిక మహాసభను ప్రారంభిస్తూ శ్రీ కళా వెంకట్రావుగారు ఇట్లా అన్నారు.

"ఆంధ్రలో ప్రస్తుతం ఇస్తున్న వానికన్న హైదరాబాద్ రాష్ట్రంలో వుద్యోగులకు ఎక్కువ జీతాలిస్తున్నారు. హైదరాబాద్‌లో ప్రకారమే జీతాలిస్తే ప్రభుత్వానికి లోటు ఎక్కువవుతుంది.

"ఇప్పటికే ఆంధ్రప్రభుత్వం ఆదాయం 22 కోట్లలో నూటికి 60 వంతులు అంటే 13 కోట్ల రూపాయలను వుద్యోగుల జీతాలకోసం ఖర్చు చేస్తుంది."

"అభివృద్ధి ప్రణాళికలకు కావలసిన ధనం కూర్చుకొనేటందుకు వుద్యోగస్థులమీద చేసే ఖర్చులు తగ్గించుకోవడం ఎల్లాగోకేని నూతన ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వానికి ఒక ప్రధాన సమస్య కాగలదు."

ప్రస్తుతం ఆంధ్రలో జీతాలు పెంచే అవకాశం లేదని శ్రీ వెంకట్రావుగారన్నారు. రెండుజిల్లాలను ఒక ప్రాంతంగా చేసి అక్కడే బతికేలా ఉండేటట్లు చూస్తామన్నారు.

స్థానికసంస్థలమంత్రి శ్రీ ఎ. ఇ. నాగేశ్వరరావుగారు మాట్లాడుతూ పంచాయితీలు, మున్సిపాలిటీలలో పనిచేసే ఆరోగ్యశాఖ ఉద్యోగులు తమ విధులను సరిగ్గా నిర్వహించడం లేదని విమర్శించారు.

సభకధ్యక్షత వహించిన శ్రీ పిడతల రంగారెడ్డిగారు మాట్లాడుతూ ఉద్యోగుల విధులతోపాటు వారి కోర్కెలవిషయం కూడా చెప్పడం మంచిదన్నారు.

తీర్మానాలు

రాష్ట్రమంతటినుండి హెల్త్ ఇనస్పెక్టర్లు, శానిటరీ ఇనస్పెక్టర్లు, హెల్త్ అసిస్టెంట్లు హాజరైన ఈ సభలో ఈ దిగువ తీర్మానాలు చేశారు.

1. ఆహారపదార్థాల ధరలు, అత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగి పోయాయి. అందుచేత కేంద్రప్రభుత్వం ఇస్తున్న మోరటైన అధికధరల ఎలవెన్సు యివ్వాలి. ఈ ఎలవెన్సును జీతంతో కలిపివేయాలి.

2. నెలకు రు. 10/- పైకి ఎలవెన్సు, అంటువ్యాధుల నివారణకు రు 50/-ప్రమాదసమయపు ఎలవెన్సు, సంవత్సరానికి దుస్తులకు రు 100/- ఎలవెన్సు యివ్వాలి

ద్వితీయ ప్రణాళికపై లోక్‌సభ చర్చ

ఆహార,వస్త్రాల ధరల పెరుగుదల నిరికట్టాలనిసభ్యులవిజ్ఞప్తి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 11

ద్వితీయ పంచవర్ష ప్రణాళికపై నేడు తిరిగి లోక్‌సభలో చర్చ కొనసాగినప్పుడు లాంగెస్ సభ్యులు, ప్రతిపక్ష సభ్యులుకూడా ఆహార పదార్థాల ధరలు, బట్టల ధరలు పెరగకుండా ప్రభుత్వం తగిన చర్యలను తీసుకోవాలని కోరారు.

శ్రీ యస్. సి. సామంత (కాంగ్రెసు - బెంగాల్) వ్యవసాయ పరికరాలకు ప్రభుత్వం కనీస ధరలను నిర్ణయించాలని కోరారు. అలాగే భూకమతాలకు పరిమితిని నిర్ణయించడం అవసరమని స్పష్టంచేశారు.

శ్రీ యస్. సింఘాల్ (కాంగ్రెస్-యు.పి.), శ్రీ సారంగధర్‌దాస్ (ప్రజా-ఒరిస్సా) కూడా జీవితావసర వస్తువుల ధరలను తగ్గించేందుకు తక్షణ చర్యలను తీసుకోవాలన్నారు.

శ్రీ తులసీదాస్ కిలాచంద్ (స్వ.) (బొంబాయి) సోషలిస్టు తరహా సమాజస్థాపనని పేరుతో ప్రభుత్వం తీవ్ర లక్ష్యాన్ని స్పష్టంగా వివరించాలని కోరారు. కుటీర పరిశ్రమలను ప్రోత్సహించేందుకు తగిన కేటాయింపులు లేదన్నారు.

ప్రభుత్వం రైల్వే రవాణాపైనే హెచ్చుగా ఆధారపడుతున్నదనీ, రోడ్డు తదితర మార్గాలను గురించి హెచ్చుగా దృష్టిని కేంద్రీకరించడం లేదనీ విమర్శించారు.

శ్రీమతి తేజూబాయి చక్రవర్తి (కమ్యూనిస్టు-పశ్చిమబెంగాల్) మొట్టమొదట తయారైన ప్రణాళిక ముసాయిదాలోని అభ్యుదయకరమైన అనేక అంశాలను ప్రభుత్వం తగ్గించిందని విమర్శించారు.

శ్రీ వైడి లక్ష్మయ్య (కాంగ్రెసు ఆంధ్ర) ఆహారం, బట్టలఉత్పత్తికి ప్రణాళికలో హెచ్చు అవకాశం కల్పించవలసిందన్నారు.

పండిత ఖుర్షీద్‌దాస్ భార్గవా (కాంగ్రెసు-పంజాబు) పనుసరక్షణకు వేరే మంత్రిత్వశాఖ ఉండటం అవసరమన్నారు.

కామర్స్ శాఖ ఉపమంత్రి శ్రీ యస్. యన్. మిశ్రా చర్చలో జోక్యం కల్పించుకొని మాట్లాడుతూ రవాణా యిబ్బందిలేకుండా జాగ్రత్త పడేందుకుగాను ప్రణాళికాకాలంలోని మొదటి రెండు సంవత్సరాలను రైల్వేల అభివృద్ధిపై ప్రభుత్వం తన దృష్టిని కేంద్రీకరించుతుందని తెలిపారు.

ప్రస్తుతమున్న రవాణా పరిస్థితులను గురించి ప్రణాళికా సంఘం కూడా తృప్తిపడటం లేదని ఆయన చెప్పారు.

దేశం అభివృద్ధిచెందాలంటే పెద్ద ఎత్తున పరిశ్రమలను అభివృద్ధి చేసుకోవాలని ఆయన స్పష్టంచేశారు.

చంబల్‌లోయ నాగరికత చిహ్నాలు

ఉజ్జయిని సమీపంలో బయల్పడ్డాయి

ఇందూర్, సెప్టెంబరు 11

ఉజ్జయిని సమీపంలో నాగ్దా అనేచోట ప్రాచీనకాలపుకోటా, కోట బురుజులు బయటపడ్డాయని మధ్యభారత ప్రభుత్వం ప్రకటించిన ఒక పుస్తకం తెలుపుతూంది.

నాగ్దా త్రవ్వకాలలో బయల్పడిన నిర్మాణాలనుచూస్తేనూ, క్రీస్తుపూర్వం మొదటి సంవత్సరాల క్రితం నాటివికూడా రంగులు వేసిన కుండ పెంకులు చూస్తేనూ చరిత్రలో అతి ప్రధానమయిన విషయాలెన్నో బయటపడగలవనే ఆశలు కలిగిస్తున్నాయి.

సింధులోయకూ, గంగలోయకూ ఆనాడున్న సంబంధాలను ఈ నాగ్దా త్రవ్వకాలు, స్థిరపరచగలవనీ, మధ్య పశ్చిమ భారత దేశాలలో వేర్వేరు చోట్ల వృద్ధిపొందిన జనావాసాలు, నాగరికతల మధ్య ఏకత్వం నిర్ధారణకాగలదనీ పూహిస్తున్నారు.

రంగులు వేసిన కుండలేగాక రాతితోనూ, ఇనుముతోనూ చేసిన పరికరాలు కూడా కొన్ని ఇక్కడ లభించాయి. దీనివలన ప్రస్తుతం మాల్వా అనబడే ప్రదేశంలోనూ, గోదావరి, తపతి, నర్మదా, చంబల్ నదీ తీరాలవెంబడినీ ఒకప్పుడు ఒకే మాదిరి నాగరికత వర్ధిల్లినట్లు పూహించడానికి అవకాశం కలుగుతూందని ఆ పుస్తకం తెలుపుతూంది.

ఇక్కడ దొరికిన జాతిపదార్థాలు చాల చిన్నవి. ఇళ్ళు పచ్చిఇటికలతో కట్టివున్నాయి. ఇక్కడి ప్రత్యేకత. ఆ మాదిరి ఆ నాడు ఇళ్ళు కట్టబడుతూ వున్నట్లు ఇంతవరకు మరెక్కడా తవ్వకాలలో తెలియలేదు.

కోటగోడలూ, బురుజులూ సింధు నాగరికతతో ఈ ప్రాంతానికి గల సంబంధాన్ని రుజువుపరుస్తూన్నాయి. మూడువేల ఏళ్ళకితం సింధుప్రాంతంలోనే ఈమాదిరికోటలూ, బురుజులూ కట్టేవారు కోటగోడలు తెల్లని మట్టి ముద్దలతో పేర్చి మధ్యన నల్లజిగురు మన్ను మెత్తేవారు.

కొల్లేటి ముంపు

(మొదటిపేజీ తరువాయి)

ఫలాలకుగురుగుంది. కొల్లేరులో 4 అడుగు నీటి మట్టం తగ్గుతుంది. దాదాపు 6000 ఎకరాలు ముంపు నివారణ జరుగుతుంది.

ఎర్రకాల్వపై రిబర్వాయరు నిర్మించుటకు ఒకకోటి 50 లక్షల ఖర్చు అవుతుంది. 26,000 ఎకరాల్లో సాగుకు నీరు యిస్తుంది. కొల్లేటిలో పాయింటు 8 అడుగు నీటిమట్టం తగ్గుతుంది. 11,000 ఎకరాలు ముంపు తగ్గుతుంది.

ఉప్పేరు సరిగా లేకపోవుటవలన యిరుకుగా వుండుటవలన నీరు త్వరగా పయనించక పోవుటలేదు. యిప్పుడు 10,000 ఘనపుటడుగుల నీరు మాత్రమే పోతున్నది. అంగుచేత దాని అడుగు భాగం లోతుచేసి పనిచేయడం, వెడల్పుచేయడం మొదలగు కార్యక్రమాలతో పథకాన్ని అమలు జరుపటం ద్వారా 20,000 ఘనపుటడుగుల నీరును సముద్రములోనికి పంపవచ్చును. దీనివలన కొల్లేటిలో మరో పాయింటు 8 అడుగు నీరు తగ్గుతుంది. దీనికి 60 లక్షల రూపాయలు ఖర్చు అవుతుంది.

70 వేల ఎకరాల దళ్వాసాగు

మొత్తంగా కాలుగు పథకాలను అమలు జరిపినప్పుడు కొల్లేటిలో 70,000 వేల యకరాలు దాళ్వాసాగు చేయవచ్చు. బెజవాడ తాలూకాలో 13000 వేల యకరాలకు నీరు లభ్యమవుతుంది. 50వేల యకరాలు ముంపు ప్రమాదం లేకుండా పోతుంది. పశ్చిమ గోదావరిజిల్లాలో తిమ్మిలేరు క్రింద అదనంగా 16 వేల యకరాలు, ఎర్రకాల్వక్రింద అదనంగా 26 వేల యకరాలు సాగులోనికి వస్తుంది. ఇది వరకే అక్కడున్న మాగాణికి గ్యారంటీ యేర్పడుతుంది. లాభదాయకమై, తక్షణావసరమైన ఈ కొల్లేటి పథకానికి 4 కోట్ల 70 లక్షల ఖర్చుఅవుతుంది"

శాసన సభ్యుల సూచనలు

శాసన సభ్యులు మాట్లాడుతూ కొల్లేటి ముంపునివారణకు సత్వరమైన చర్యలు అమలుజరపాలనీ, ఏరి మందు ఏరి వెనుక ఆశే పోటీ పనికిరాదనీ కొత్తగా యిరిగేషన్ సౌకర్యాలు కలగడంకంటే సాగు జరుగుతున్న భూముల్లో పంటల్ని రక్షించుకోటం చాలా అవసరమనీ అన్నారు.

యీ ముంపులవల్ల కృష్ణా, పశ్చిమ గోదావరి జిల్లాలలోని ప్రజలు ప్రతి సంవత్సరం కొన్ని లక్షలు నష్టపడుతున్నారనీ దీని మూలంగా ప్రభుత్వానికికూడా నష్టం వాటిల్లుతోందనీ, కావున కేంద్రప్రభుత్వం చాలినంత డబ్బు యివ్వకపోతే కృష్ణా, గోదావరి జిల్లాలలోని ప్రజలనుండి ప్రత్యేకంగా పథకాలకు అప్పులు తీసుకొనైనా వెంటనే పని ప్రారంభించాలని కోరారు. ముంపు నివారణ భూములకు వెంటనే డెటర్ మెంటు పన్ను వేసి రెండు సంవత్సరాల్లోనే వసూలు చేసుకోవచ్చునని సూచించినారు.

ఒక శాసన సభ్యుడు బుడమేరు డైవర్షన్, కరకట్టలు నిర్మించడం, ఉప్పేరు వెడల్పుచేయడం మొదలైనవి. ముందు పూర్తిచేయవలెనని కోరారు. కాలూకాలకు సంబంధించిన ఎర్రకాల్వకు ప్రాధాన్యత యివ్వవలెనని కొందరు, తిమ్మిలేరు పని వెంటనే ప్రారంభించవలెనని మరి కొందరు సూచించారు.

కొల్లేటిచుట్టూ కట్టనిర్మించి కొల్లేటి నీటిమట్టం పెంచి హెచ్చు నీటిని సముద్రములోనికి పంపుటకు ఆలోచించాలని, ఉప్పేరు నుండి దగ్గర మార్గములో సముద్రమునకు నీరు పంపుటకు అవకాశమున్నదనీ ఆ దిశగా ఆలోచించవలెనని, కొల్లేటి నుండి సముద్రమునకు ప్రత్యేక కాల్వ త్రవ్వించవలెనని కొందరు సూచించారు.

మురుగు సమస్యలు

డెల్టాలో మురుగు సౌకర్యాలు సరిగా లేకపోవుటవలన అనేక ప్రాంతాలు ముంపు బాధకు గురియగుచున్నదనీ యీ మురుగు కాలకాలు 60, 70 సంవత్సరములనుండి కూడా త్రవ్వించలేదనీ కొల్లేటి పథకాన్ని దృష్టిలో పెట్టుకొని యితర మురుగుసమస్యలను అశ్రద్ధచేయకూడదనీ సూచించారు. వెంటనే మురుగు కాల్వలను బాగుచేయించవలెనని నివారించారు.

ముఖ్యమంత్రి గోపాలరెడ్డిగారు సమావేశాన్ని ముగించుతూ శాసన సభ్యులుచెప్పినవాటి నన్నిటినిదృష్టిలో వుంచుకొంటామన్నారు. ఇంజనీర్లతో చర్చించి వారి సలహాకూడా తీసుకొని ప్రభుత్వం కృషిచేస్తుందనీ, కేంద్రానికి మంచి వారి సలహాసహకారాలతో అమలుజరుపుతామనీ చెప్పారు.

వ్యవసాయరంగంలో చైనా - భారతదేశాల మధ్య సహకారం

పెకింగ్‌లో భారత రాయబారి ప్రసంగం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 11

వ్యవసాయ రంగంలో భారత చైనా దేశాల మధ్య సహకారం ఉభయదేశాల పురోభివృద్ధికి ఎంతో అవసరమని చైనా దేశంలోని భారత రాయబారి శ్రీ ఆర్. కె. నెహ్రూగారు పెకింగ్‌లో పోయివారం నాడు జరిగిన ఒక సమావేశంలో అన్నారు.

భారతదేశాన్ని సందర్శించివున్న చైనా వ్యవసాయ ప్రతినిధివర్గ సభ్యులకు విందు జరిగిన సందర్భంలో ఈ సమావేశం జరిగింది. ప్రతినిధివర్గంలో 20 మంది సభ్యులుంటారు. చైనా ఉపమంత్రి హియాంగ్ - చి సియన్ నాయకత్వం వహిస్తారు. ప్రతినిధి వర్గంలో ఎనిమిదిమంది నేడే పెకింగ్ నుండి ఢిల్లీ బయలుదేరుతారు. మిగిలిన వారు ఒక వారంతరువాత వస్తారు.

శ్రీ ఆర్. కె. పాటిల్ నాయకత్వాన చైనాను సందర్శిస్తున్న భారత వ్యవసాయ ప్రతినిధివర్గం చైనాలోని వివిధ ప్రాంతాలను సందర్శించిన తరువాత ఆదివారంనాడు పెకింగ్ చేరనట్లు ఇక్కడకు వార్త లేరింది.

చైనాలో రైల్వేల అభివృద్ధి

పెకింగ్, సెప్టెంబరు 9

వాయవ్య చైనాలోని కాన్సు, నైరుతి చైనాలోని చెంగవాన్ రాష్ట్రాల రాజధాని నగరాలయిన లాంచౌ, చెంగ్‌టులను కలుపుతూ ఒకరైలు మార్గాన్ని నిర్మించేందుకు సర్వే ప్రారంభమయింది.

వాయవ్య, నైరుతి చైనాలనుకలిపే రైలుమార్గాల్లో ఇది రెండవ దవుతుంది. మొదటిది పావోకి — చెంగ్‌టు రైలుమార్గం.

కాన్సు రాష్ట్రంలోని పెట్రోలు సరఫరాలను చెంగ్‌టూకి, చెంచవాన్‌లో ఉత్తిఅయ్యే వ్యవసాయ సరకులను కాన్సు రాష్ట్రానికి ధారాళంగా సరఫరా చేసేందుకు ఇప్పుడు వీలు కలుగుతుంది.

కంకటపాలెం గ్రామంలో ఆదర్శకృషి

దినపత్రికకు 22 చందాలు, సందేశం పత్రికకు 10 చందాలు చేర్పించిన వైనం

హైద్రాబాదు, సెప్టెంబరు 12

గుంటూరు జిల్లా కంకటపాలెం కార్యకర్త శ్రీ దొప్పలపూడి సుబ్బారావుగారు ఇంతవరకు 'విశాలాంధ్ర' దిన పత్రికకు 22 మంది చందాదార్లను, 'సందేశం' పత్రికకు 10 మంది చందాదార్లను చేర్పించి, ఆ చందాల మొత్తం రు 393-8-0 'విశాలాంధ్ర' కార్యాలయానికి పంపించారు. ఈ ఆదర్శకృషికి ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు కమిటీ కార్యాలయంవారు హార్దం వెల్లడిస్తూ ఈ దిగువ ప్రకటన చేస్తున్నారు.

శ్రీ దొప్పలపూడి సుబ్బారావుగారు వ్రాసిన లేఖలోని కొన్ని అంశాలను ఈ క్రింద పొందుపరుస్తున్నాం:

"నేను తొలుత కొంచెం ఆలస్యంగా సాహిత్య వారోత్సవ కార్యక్రమం ప్రారంభించాను. అయినా 'విశాలాంధ్ర' పత్రికపట్ల ప్రజలలో ఎంతటి ఆదరాభిమానాలకలవో ప్రజలను కలుసుకొంటూంటేనాకు అర్థమైంది. ఆడిగిందే తడవుగా రైతులు, కూలీలు, ఇతర శ్రమజీవులు పత్రిక చందా దాతలుగా చేరారు. ఇంకా చందాదారులుగా చేరేవాళ్ళున్నారు. వారినికూడా త్వరలోనే చేర్పిస్తాను."

ఒకే ఒక గ్రామంలో దిన పత్రికకు 22 మంది చందా దార్లను, సందేశం పత్రికకు 10 మంది చందా దార్లను చేర్పించటం నిజంగా ప్రశంసనీయమైన కృషియని చెప్పవలసి వుంటుంది. ఈ విషయంలో కంకటపాలెంతో పోటీపడటానికి మిగతా గ్రామాల కార్యకర్తలు ముందుకు రావాలని విజ్ఞప్తి చేస్తున్నాం.

ఆంధ్రదేశంలో పార్టీ కార్యకర్తలుగల ప్రతి గ్రామంలోనూ కంకటపాలెంలో జరిగినటువంటి కృషిజరిగితే ఎంతటి మహత్తర ఫలితాలు సాధించవచ్చో మరొకసారి ఆలోచించమని పార్టీ కార్యకర్తలందరికీ మనవి చేస్తున్నాం.

'విశాలాంధ్ర'కు, 'సందేశం' పత్రికకు చందాలు చేర్పించే కార్యక్రమాన్ని, ఈ వారోత్సవంతో మాత్రమే కాకుండా, ఇకముందు కూడా కార్యకర్తలు కొనసాగిస్తారని ఆశిస్తున్నాం; కొనసాగించాలని విజ్ఞప్తి చేస్తున్నాం.

'సాహిత్యం అమ్మకం'

గన్నవరం తాలూకా కమ్యూనిస్టు కమిటీ సభ్యులు శ్రీ ఆలమంచిలి నాగేశ్వరరావుగారు గన్నవరంలో ఇంటింటికీ తిరిగి ఇంతవరకు రు 2886/- సాహిత్యం అమ్మారు. సాహిత్య వారోత్సవ కార్యక్రమాన్ని ఆయనింకా కొనసాగిస్తున్నారు

భీమాకార్పొరేషన్ ఉద్యోగుల వేతనాలు: అధ్యక్షుని వివరణ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 11

భీమా కార్పొరేషన్‌లో వివిధ తరగతులకుచెందిన 27 వేల మంది ఉద్యోగులకు ఇప్పుడిస్తున్న జీతాలకు తద్దినుండా జీతాలు, అలవెన్సులు నిస్తాయించామని కార్పొరేషన్ అధ్యక్షుడు శ్రీ హెచ్. ఎమ్. పటేల్ నేడు ప్రకటించారు. ప్రకటనలో ఈ వివరాలున్నాయి:

ఈ ఉద్యోగాలలో అయిదింట ఒకభాగానికి జీతాలు హెచ్చించుతారు కూడా. మొత్తం ఉద్యోగులకిచ్చే వేతనాలు రు 31 లక్షల నుండి 32 లక్షల 50 వేలకు పెరుగుతుంది. ఇకముందు బోనసు నిలిపివేస్తారు. కాని మొదట సంవత్సరానికి మాత్రం బోనసులో 75% యిస్తారు. మిగిలిన 25% ఉద్యోగుల సౌకర్య నిధికి యిస్తారు. మొదట సంవత్సరాంతాన ఈ బోనసు సమస్యను పునఃపరిశీలిస్తారు.

కనీసం రూపంలో బోనసు యివ్వడం మానివేసి సౌకర్యనిధిద్వారా మేమ్మెచ్చేకూర్చడానికి ప్రయత్నిస్తారు. ఇది ఏయే రూపంలో లభిస్తాయో ఇప్పుడు చెప్పలేము.

కార్పొరేషన్‌లోని ఉన్నతోద్యోగులకు సంబంధించినంతవరకు బోనసు సమస్యేలేదు. వీరు 1000 లేక 1400 మంది వరకు ఉంటారు.

కార్పొరేషన్‌లో ప్రస్తుతంఉన్న భాగాపు ఉద్యోగులు సూపర్వైజరీ తరగతివారు, గుమాస్తాలు, సబార్డినేట్ స్టాఫ్ అందరికీ కొత్తస్కేళ్ళప్రకారం వేతనాలు యిస్తారు.

ఈ స్కేళ్ళ ప్రకారం పట్టే వేతనం కంటె ఎవరికైనా ఎక్కువ వస్తుంటే అది వ్యక్తిగతంగామాత్రమే వేతనంగా పరిగణిస్తారు.

ఉద్యోగులకు సంబంధించినంతవరకు ఎవరికీ నెల వేతనం రు 3 వేలకు మించదు. జూనియర్ ఉద్యోగికి రు 225/ కు తక్కువ. ఉద్యోగులందరికి నూతన వేతనాల స్కేళ్ళు అమలు జరుపుతారు. ఉద్యోగులలో అధిక సంఖ్యాకులకు కొత్త వేతనాలవలన ఏమీ నష్టం కలుగదు. లోగడ భీమా కంపెనీ జనరల్ మేనేజర్లకిస్తున్న గరిష్ట వేతనాలు రు 6996/- వరకు ఉన్నది.

రు 1500/- వేతనం అంతకు తక్కువ ఉన్నవాళ్ళుగాను, రూ 1500/-కంటె ఎక్కువ వేతనం ఉన్నవాళ్లుగాను ఉద్యోగులను రెండువరాలుగా విభజించుతారు. ఇదివరకు రు 1600/- అంతకు తక్కువ వేతనం ఉండేవారికి కొత్తస్కేళ్ల వలన బాగా తగ్గిపోతే వారికి వ్యక్తిగతంగా రు 500/- అదనంగా యిస్తారు. ఇకముందు ఇవ్వబోయే ఇంక్రిమెంట్లలో ఇది కలిపివేయబడుతుంది

రు 1500/- అంతకంటె ఎక్కువ వేతనం కల్గిన వారికికూడా కొత్త స్కేళ్ళ వలన నష్టం ఉంటే వారికికూడా నెలకు రు 500/- అదనంగా రాండేళ్లు మాత్రమే యిస్తారు.

ఉద్యోగులు భీమావ్యాపారంచేయడానికి అనుమతిస్తారా అని అడుగగా బహుశా అందుకు వ్యతిరేకంగానే మేము నిర్ణయిస్తామని శ్రీ పటేల్ అన్నారు. వ్యాపారంచేసే అవకాశం యిస్తే అందువలన అవాంఛనీయ పరిస్థితులు లేర్పడతాయని అన్నారు. ఇంకా ఇలా అన్నారు.

"భీమా ఏజంట్లు సంవత్సరానికి కనీసం పది పట్టాలక్రింద రు 40 వేల వ్యాపారం చేయాలి.

భీమా వ్యాపారాన్ని జాతీయం చేయడం వలన చిన్న భీమా కంపెనీల నుండికూడా జనరల్ మేనేజర్లు హెచ్చు వేతనాలు తీసుకొనే వెసవ తప్పుతుంది. వీనితో పాటు లోగడ కంపెనీలు చేసిన చెడ్డ లావాదేవీలు, తనఖాలపై యిచ్చిన హెచ్చుమొత్తాలు కార్పొరేషన్‌ను చుట్టుకున్నాయి.

జీవితభీమా వ్యాపారాన్ని ఇకముందు విభజించవలసిన అయిదు మండలాల్లో ఒక మండలంలో ఇప్పుడు దాదాపు తనఖాలపై యిచ్చిన అప్పుల లోనే 250 వివాదాలున్నాయి.

విదేశాల్లోచేసే భీమావ్యాపార

ఇంతవరకు భారతదేశంలోని జీవిత భీమారంగంలోనే విదేశాల్లోచేస్తున్న భీమా వ్యాపారాన్ని ఏదో ఒక విదేశ జీవిత భీమారంగానికి అప్పగించాలని లోగడ అనుకున్నారు. కాని యిప్పుడు ఆ వ్యాపారాన్ని కూడా ఇక్కడ కార్పొరేషనే చేయాలని ఇప్పుడు నిర్ణయించాము. దాదాపు ఈ వ్యాపారం రు 8 కోట్లవరకుఉంటుంది. ఇది బ్రిటిష్ తూర్పు ఆఫ్రికా, మలయా, ఫిజీదీవులు, బర్మా, పాకిస్తాన్, సింగాపూరు దేశాలకు పరిమితం అయిఉంది.

కార్పొరేషన్ అధ్యక్షుడ్ని పూర్తి కాలంవినియోగించే విధానంగా ఎందుకు ఏర్పాటు చేయరని అడిగిన ప్రశ్నకు శ్రీ పటేల్ సమాధానం చెబుతూ తాను కొద్దికాలం వినియోగించే అధ్యక్షుడుగా కొన్ని నెలలు మాత్రమే ఉంటానని, ఆర్థికశాఖా కార్యదర్శిగా జీవితభీమా జాతీయకరణ కార్యక్రమాన్ని నిర్వహించానని అన్నారు. కొంతకాలం తాను అధ్యక్షుడుగా ఉంటె ప్రారంభ దశల

బజారు ధరలు

కర్నూలు, సెప్టెంబరు 12
(అత్యధికం, 1 నమూనా)

నిత్యావసర ధరలు

మేలిమి బంగారం	103 0 0	
నూనె	102 8 0	
నువ్వులు	65 8 0	జాడి 67 8 0
కొబ్బరి 100	173 8 0	
1 తులము	1 12 6	

ధాన్యం ధరలు

24 పెరుగు	27 0 0	
వరకుబియ్యం	25 8 0	
12 పెరుగు	24 8 0	
అప్పుడ్డు	24 8 0	
కుసుమ	24 0 0	
కొబ్బరిగుడి	24 0 0	

పప్పుల ధరలు

24 పెరుగు	63 0 0	
వరకుబియ్యం	61 8 0	
12 పెరుగు	57 8 0	58 0 0
అప్పుడ్డు	57 8 0	58 0 0
కుసుమ	56 8 0	57 0 0
కొబ్బరిగుడి	55 8 0	57 0 0

అపరాల ధరలు

మినుములు 240 పౌ॥	60 12 0	
కందులు	38 0 0	
నల్లపెసలు (బొగ్గాలి)	40 0 0	
పచ్చపెసలు 220	40 0 0	
పచ్చపెసలు (మెట్టపి)	42 0 0	
పెసరలు (తేలవాళి)	41 0 0	
పెసరలు (పంగాలు)	35 0 0	
ధనియాలు 90 పౌనులు	32 0 0	
ఉలవలు	30 0 0	
ఆముదాలు	41 0 0	
పంచదార (ఉయ్యూరు)	92 0 0	
బెల్లం మణుగు 4-8-0,	5 8 0	
మిర్చి ,, 16/-	21 0 0	
నీరుల్లి ,,	1 14 0	
వెల్లుల్లి ,,	8 8 0	
చింతపండు (మణుగు)	4 8 0 6 8 0	
నువ్వుల నూనె (మణుగు)	28 0 0	
కొబ్బరినూనె డబ్బా	28 0 0	
తేరు పెసరపప్పు 177 పౌ॥	58-4-0	59 12 0
,, నూనె మణుగు	16 5 0	
,, కేజీ 160 పౌ॥	15 14 0	
,, పుడ్డిపిండి 160 పౌ॥	18 0 0	
కొబ్బరికాయలు 1000	135/-140	0 0
పసుపు పుట్టి	145/- 150	0 0
నూనెలు 100	105	0 0
,, ఫార్వర్డు	99 12 0	

రేడియో

సెప్టెంబరు 14 శుక్రవారము

విజయవాడ

ఉదయం: 7-15 గానమృత; 7-30 మద్రాసు లలితగీతాలు; 8-0 (ఆం. వా.); 12-30 మా॥ విద్యార్థులకు; 1-0 గీతసుధ; 1-30 వాద్యసంగీతం; 1-40 (హిం. వా.); 1-50 (తె. వా.); 2-0 వీణ: నిలయవిద్వాంసుడు; 2-10 ఉ॥ విద్యార్థులకు: నడుస్తూన్న చరిత్ర ప్రసంగము; 2-40 వీణ: నిలయవిద్వాంసుడు; 2-50 ప్రా॥ విద్యార్థులకు; 5-30 పి. ఎస్. వి. గోపాలకృష్ణశర్మ; 5-45 సంగీతశిక్షణ; 6-15 గ్రామస్థుల కార్యక్రమం శ్రీరాముడు జానకికై శోకించుట రామాయణ పఠనము; 7-0 (తె. వా.); 7-15 గ్రామస్థుల కార్యక్రమము రంగులరాట్నం; 7-30 అరియక్కుడి రామానుజఅయ్యంగార్ (మద్రాస్ నుండి రేడి); 9-0 (ఆం. వా.); 9-30 గీతమంజరి; 10-0 సమాప్తి.

మద్రాసు బి.

ఉదయం: 7-15 సుగమ సంగీత; 7-30 మద్రాసు ఎ వలె; 12-0 కార్మికుల కార్యక్రమము; 12-30 మా॥ విద్యార్థులకు; 1-0 గీతమాలిక; 1-30 (ఆం. వా.); 1-40 గానమంజరి; 1-50 (తె. వా.); 2-0 గీతమంజరి; 2-10 ఉ॥ విద్యార్థులకు నడుస్తూన్న చరిత్ర ప్రసంగం; 2-40 వీణ: నిలయవిద్వాంసుడు (విజయవాడ నుండి రేడి); 2-50 ప్రా॥ విద్యార్థులకు; వేసవి విడుదులు కుశ్రాశం ప్రసంగం టి. ఎస్. ప్రకాశం; 6-0 (ఆం. వా.); 6-15 గ్రామస్థుల కార్యక్రమము శ్రీరాముడు జానకికై శోకించుట రామాయణ పఠనము; 7-0 (తె. వా.); 7-15 గ్రామస్థుల కార్యక్రమము రంగుల రాట్నం; 7-30 మద్రాసు ఎ వలె; 9-0 (ఆం. వా.); 10-30 సమాప్తి.

హైదరాబాద్

ఉదయం: 7-15 కార్యక్రమ పరిచయం టి. చిన్నసుబ్బయ్య నాదస్వరం; 8-30 తీన్ మేక్ : ఖయాల్ జేశ్ కిర్; 8-45 అర్జున్ ఘనీ : ఘజలే; 12-30 శాస్త్రీయ సంగీత; 1-0 మహిళా సమాజం; 1-45 నాదస్వరం; 3-45 పాఠశాలలకు; 5-30 స్వరాంజలి సభా; 5-35 హిందూస్థానీ సంగీతపాఠం 6-0 మరాఠీలో కార్యక్రమము; 6-30 గ్రామసీమ అంటువ్యాధులు : కలరా ప్రసంగము; 7-0 (తె. వా.); 7-15 గ్రామసీమ వ్యవసాయ విషయములపై శ్రోతల ఉత్తరాలకు జవాబులు: 7-30 అరియక్కుడి రామానుజ అయ్యంగార్ (మద్రాస్ నుండి రేడి); 9-30 టి. వి. శాస్త్రి: గీతావళి: 9-45 ఎన్ కే ఎక్స్: ఖయాల్ సంగీత; 10-0 నమ్రాశ్రితకరాక సంగీతరూపకము; 10-30 సమాప్తి.

చౌకడిపోలు పెట్టుపేదలను పస్తులనుండి కాపాడాలి

పలుతావుల్లో అధికారులవద్దకు రాయబారాలు, ఆందోళనయాత్రలు

కాకినాడ, సెప్టెంబరు 10

పార్లమెంటు సభ్యులు శ్రీ కానేటి సూర్యారావు, శాసన సభ్యులు శ్రీ పుత్సల సత్యనారాయణ, కాకినాడ తాలూకా కమ్యూనిస్టు నాయకులు శ్రీ సాకా వెంకట్రావు, డాక్టర్ కాకిపత్యనారాయణ గార్లు ఇటీవల తూర్పు గోదావరిజిల్లా కలెక్టరును కలుసుకొని జిల్లాలో వెంటనే చౌకడిపోలు ఏర్పాటు చేయాలని కోరుతూ ఒక మెమొరాండం సమర్పించారు.

ఆహారధాన్యాలధరలు విపరీతంగా పెరిగిపోయి పేదలు కొనలేని స్థితి యేర్పడిందనీ, గ్రామగ్రామాన చౌకడిపోలు యేర్పాటుచేసి కోఆపరేటివ్ సొసైటీలద్వారా సరసమైన ధరలకు ఆహార ధాన్యాలు అందజేయాలని మెమొరాండంలో పేర్కొన్నారు.

ఈ కోర్కెలనుగురించి ప్రభుత్వానికి తెలియపర్చి తగు చర్యలతీసుకుంటామనీ, వరద ప్రాంతాలలో త్వరలో చౌకడిపోలు ఏర్పాటు చేస్తామనీ జిల్లా కలెక్టరు తెలియజేశారు.

రాజోలు తాలూకాలో

తూర్పు గోదావరిజిల్లా రాజోలు తాలూకా శాసనసభ్యులు శ్రీ గంటి నాగేశ్వరరావుగారు ప్రభుత్వం వెంటనే చౌకడిపోలు యేర్పాటు చేసి పేదలు పస్తులకు గురికాకుండా కాపాడాలని ఒక విజ్ఞప్తి చేశారు.

పిఠాపురంలో

పిఠాపురం సుగర్ మిల్లు వర్కర్సు యూనియన్ ఉపాధ్యక్షులు శ్రీ యం. భావనాచారిగారు 6వ తేదీన జిల్లా కలెక్టరును కలుసుకొని పిఠాపురం తాలూకాలో చౌకడిపోలు యేర్పాటు చేయవలసిన ఆవశ్యకతను వివరిస్తూ ఒక మెమొరాండం సమర్పించారు.

తొర్రేడులో

తూర్పు గోదావరిజిల్లా తొర్రేడు శ్రీరామకృష్ణానంద విద్యాలయం విద్యార్థులు ఇటీవల సమావేశమై అధిక ధరలకు బియ్యం కొనలేక అవస్థలు పడుతున్న ప్రజానీకానికి ప్రభుత్వం వెంటనే చౌకడిపోలు ఏర్పాటుచేసి సరసమైన ధరకు బియ్యం అందజేయాలనికోరుతూ తీర్మానించారు.

వాలమర్రులో

పశ్చిమ గోదావరిజిల్లా వాలమర్రు గ్రామ మహిళా సంఘ సభ్యులు ఇటీవల శ్రీమతి అల్లూరి సుభద్రమ్మగారి అధ్యక్షతన సమావేశమై ప్రభుత్వం వారు వెంటనే చౌకడిపోలు యేర్పాటుచేసి, అధిక ధరలకు బియ్యం కొనలేక ఇబ్బందిపడుతూన్న పేదలను ఆదుకోవాలని కోరుతూ తీర్మానించారు. అశాలమరణంచెందిన శ్రీమతి పెన్మెత్స సుబ్బాయమ్మగారికి జోహార్లు అర్పించారు. వారి కుటుంబానికి సానుభూతి తెలిపారు.

తణుకు ఫిర్కాలో

పశ్చిమ గోదావరిజిల్లా తణుకు ఫిర్కాలో చౌకడిపోలు యేర్పాటు చేయాలని కోరుతూ తణుకుతాలూకా కమ్యూనిస్టుకమిటీ కార్యదర్శి శ్రీ భూపతిరాజు సుబ్బరాజు తణుకుల నాయకత్వాన 3 వందలమంది ఊరేగింపుతో ఇటీవల తణుకు తహసీల్దారును కలుసుకొని 500 మంది కాలాతో నున్న మెమొరాండములను సమర్పించారు. చౌకడిపోల యేర్పాటును గురించి పై అధికారులకు తెలియజేసి, తగు చర్యలు తీసుకుంటామని తహసీల్దారు రాయబారులకు తెలియజేశారు.

పెనుగొండ ఫిర్కాలో

పశ్చిమ గోదావరిజిల్లా పెనుగొండ ఫిర్కా గ్రామాలనుండి సుమారు 1 వందల మంది చౌకడిపోలు పెట్టాలని కోరుతూ ఊరేగింపు జరిపి, పెనుగొండ తహసీల్దారు యిక్కడకు వచ్చి వినతిపత్రాన్ని స్వీకరించారు. గ్రామగ్రామాన చౌకడిపోలు తెరవాలని పై విజ్ఞప్తులలో పేర్కొన్నారు.

సుగాలీల అభివృద్ధికి ప్రభుత్వం తోడ్పాటు

అవసరమని కర్నూలుజిల్లా సుగాలీ మహాసభ అభ్యర్థన

మార్కాపురం, సెప్టెంబరు 10

కర్నూలుజిల్లా ప్రథమ సుగాలీ (లంబాడీ) మహాసభ ఈ నెల 8వ తేదీన మార్కాపురం తాలూకా పుల్లలచెరువులో జరిగింది. సభకు శ్రీ భూక్యా రామానాయక్ గారు అధ్యక్షత వహించారు. ఆంధ్ర ప్రభుత్వ వ్యవసాయ శాఖామంత్రి శ్రీ కందుల ఓబులరెడ్డిగారు సభను ప్రారంభించారు.

సభకు పశ్చిమ ప్రాంతాలనుండి 3 వేలమంది సుగాలీలు, చెంచులు, గిరిజనులు హాజరయ్యారు. సుగాలీల అభివృద్ధికి ప్రభుత్వం తోడ్పడవలసిన ఆవశ్యకతను వివరిస్తూ సభలో పలువురు ప్రసంగించారు.

అనంతరం సుగాలీలను సెమ్యూల్డు జాతుల తరగతిలో చేర్చి వారికిచ్చే సౌకర్యాలకోసం జీయోలు, విద్యావంతులను సుగాలీలకు వెంటనే ఉద్యోగాలు యిప్పించాలనీ, సుగాలీ బాల బాలికల విద్యాభివృద్ధికి తగు వసతులు కల్పించాలనీ, వసతి గృహాలు యేర్పాటు చేయాలనీ కోరుతూ కొన్ని తీర్మానాలు చేశారు.

శ్రీ డి. రామానాయక్ గారు అధ్యక్షులుగాను శ్రీ బి. రామానాయక్ గారు కార్యదర్శిగాను 24 మందితో నూతన జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

కనుక జిల్లాలోని పార్టీ సభ్యులందరు గమనించాలని కోరుచున్నాను.

దిమిరాలూరులో కలరా వ్యాప్తి

నెల్లూరు, సెప్టెంబరు 10

కృష్ణపట్నం దిమిరాలూరు గ్రామంలో సుమారు పది దినాలనుండి కలరా వ్యాధి వ్యాప్తిలోనుంది. పెద్దకొత్తపల్లి గ్రామంలో 11 మందికి వ్యాధి సోకి 5 గురు చనిపోయారు. మాదేగు గ్రామంలో 5 గురికి వ్యాధి సోకగా యిద్దరు చనిపోయారు. కలరా మూలకంగా పెద్దకొత్తపల్లి హైస్కూలు తాత్కాలికంగా మూసివేశారు. తాలూకా ఆరోగ్యశాఖ వారు వ్యాధిని అరికట్టడానికి తగు చర్యలు తీసుకుంటున్నారు. పెద్దకొత్తపల్లిలో 8 బావులుండగా, మాదేగులో 15 బందలమందికి కలరా ఇంజక్షనులు యిచ్చారు. వ్యాధి కొంతవరకు నిలుపడి వుంది.

మల్లేశ్వరం గ్రామంలో ముగ్గురి మరణం

ఒందరు తాలూకా మల్లేశ్వరం గ్రామంలో ఒందు వారాలనుంచి కలరా వ్యాపించింది. ఇప్పటికి ముగ్గురు చనిపోయారు.

గూడూరు పట్టణ కమ్యూనిస్టు సభ్యుల తొలగింపు

గూడూరు, సెప్టెంబరు 10

నెల్లూరుజిల్లా గూడూరు డివిజన్ కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శి శ్రీ సి. వి. సుబ్బయ్యగారు యిలా వ్రాస్తున్నారు.

శ్రీ వాకాటి రమణారెడ్డి, పాలెపల్లి కృష్ణారెడ్డిగార్లు కమిటీ నిర్ణయాలకు వ్యతిరేకంగా కమ్యూనిస్టు వ్యతిరేకులతో చేతులు కలిపి పార్టీ మీద కుట్ర పన్నడంవలన వైయిద్దరి పార్టీ సభ్యత్వం రద్దుచేస్తూ పార్టీ నుంచి తొలగించాలని గూడూరుపట్టణ కమ్యూనిస్టు జనరల్ బాడీలో ఏకగ్రీవముగా తీర్మానించాయి.

కనుక జిల్లాలోని పార్టీ సభ్యులందరు గమనించాలని కోరుచున్నాను.

పంచాయితీబోర్డు ఎన్నికల ఫలితాలు

నెల్లూరు, సెప్టెంబరు 9

పశ్చిమగోదావరిజిల్లా చిట్టవరం పంచాయితీ అధ్యక్షులు శ్రీ యు. సులు పెద్దకాపు గారు, ఉపాధ్యక్షులు శ్రీ కొడాడి రామమూర్తి గారు దాసు, పెద్ద వాడ్లపూడి, కోళ్ళ చినపెద్దన్న, ఏలూరు శ్రీరాములు, వల్లా సత్యనారాయణగార్లు ఎన్నికయారు.

దిన్నూరు

కన్నూరు పంచాయితీకి మహిళా సభ్యురాలుగా శ్రీమతి భూపతిరాజు కనకాయమ్మగారు, అధ్యక్షులుగా శ్రీ భూపతిరాజు లక్ష్మీనరసింహరాజుగారు యేకగ్రీవంగా ఎన్నికయారు.

చింతపర్రు

శ్రీ పెద్దిశెట్టి అప్పలరాజుగారు చింతపర్రు పంచాయితీ అధ్యక్షులుగా యేకగ్రీవంగా ఎన్నికయారు.

కొవ్వపరం

శ్రీ కర్రి భానుమూర్తిగారు కొవ్వపరం పంచాయితీ అధ్యక్షులుగా ఎన్నికయారు.

దగ్గులూరు

శ్రీ పామర్తిపూడి లింగారావుగారు దగ్గులూరు పంచాయితీకి అధ్యక్షులుగా యెన్నికైనారు.

పరుచూరు

గుంటూరుజిల్లా పరుచూరు పంచాయితీబోర్డు అధ్యక్షులుగా శ్రీ లంకా వెంకటేశ్వర్లుగారు పోటీలేకుండా ఎన్నికయ్యారు.

వెల్లటూరు

రేపల్లెతాలూకా వెల్లటూరు పంచాయితీ బోర్డు అధ్యక్షులుగా శ్రీ కొల్లి సత్యనారాయణగారు ఏకగ్రీవంగా ఎన్నికోబడ్డారు. మహిళా సభ్యురాలుగా శ్రీమతి పమిడిముక్కల పుష్పావతిగారు ఎన్నికయారు.

సభలు సమావేశాలు

ఆంధ్ర రాష్ట్ర చేపల వర్తకుల మహాసభ ఈ నెల 22వ తేదీన తాడేపల్లిగూడెంలో జరుగుతుంది.

తెగిపోయిన గ్రామాలు

పెల్లంపల్లి పోస్టాఫీసులో ఉత్తరాల గల్లంతు

మహాశయా!

పెల్లంపల్లి కాలనీ పోస్టాఫీసునుండి ఉత్తరాలు సక్రమంగా బట్వాడా జరుగుటలేదు. ఎన్నిసార్లు డెలివరీ ఉత్తరాలు కూడా గల్లంతు అవుతున్నాయి. కొంతకాలానికి కాలనీకు పనిచేస్తున్న యూనియన్ (బ్రాంచి) పెల్లంపల్లి యూనియన్ కు వ్రాసి ఉత్తరాలు కూడా సక్రమంగా చేరడం లేదు. కరపత్రాలు పంపితే యితర రాజకీయ పార్టీలవారికి స్వతంత్రంగా పోస్టు ఆఫీసువారు అందిస్తున్నారు.

కాబట్టి ప్రభుత్వం యిటువంటి అవకతవక పనులు జరిపే పోస్టల్ ఉద్యోగస్థులపై తగు చర్యలు తీసుకోవాలని కోరుచున్నాను.

ఇట్లు,
వి. రాజేశ్వరరావు,
ఆర్గనైజింగు సెక్రటరీ,
సింగరేణి కాలరీసు వర్కర్సు యూనియన్, కొత్తగూడెం.

కర్నూలు మున్సిపాలిటీ కొత్తసిబ్బంది

మహాశయా!

కర్నూలు మునిసిపాలిటీలో కొత్తగా సిబ్బందిని పెంచేటప్పుడు మునిసిపల్ కార్మిక సంఘం ద్వారా కొత్తకార్మికుల జాబితాను తీసుకోవడం ఆదినుండీ జరుగుతున్న సాంప్రదాయం. కార్మికులు కూడ దాన్ని తమ హక్కుగా భావిస్తూ వచ్చారు. కాని ప్రస్తుతం వుండే హెల్త్ఆఫీసరు హయాములో అలాంటి సాంప్రదాయాన్ని మంటగలపడం కార్మికులకు ఘోరఅన్యాయం చేయడమే అవుతుంది.

ఆదినుండి మునిసిపాలిటీని నమ్మి బ్రతుకుతుండే కార్మికకుటుంబాలవారు చాలమంది వున్నారు. వారికొచ్చేస్వల్ప జీతంతో వారి కుటుంబాలను పోషించుకోలేక అప్పులపాలై నానా అగచాట్లు పడుతున్నారు. అలాంటప్పుడు వారి కుటుంబాలకు ఉద్యోగాలు ఇస్తే కాస్త సర్దుకోవడానికి అవకాశముంటుంది. అలాగాక అనుభవం లేని వారిని పనుల్లో పెట్టుకుంటే పాత కార్మికులకు తీరని అన్యాయం జరుగకలదు. కాని ఈనాడు చైర్మన్ గారి అనవసరజోక్యం ఫలితంగా మునిసిపల్ హెల్త్ఆఫీసరు కార్మికులకు అన్యాయం తలపెడుతున్నారు. అలా జరిగితే భవిష్యత్తులో కార్మికులు తమహక్కులను సాధించుకోవడానికి పోరాటంలోకి దిగవలసి వస్తుంది. కాబట్టి పై అధికారులు కలుగజేసుకొని కొత్తసిబ్బంది నియామకంలో తగవురాకుండా పరిష్కరించాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

ఇట్లు,
బి. యస్. రామారావు,
కార్యదర్శి, పట్టణ మునిసిపల్ వర్కర్సుయూనియన్, కర్నూలు.

ooooooo

లక్ష్మీదేవి పేటలో భూస్వామి కాల్పులు

మరికొన్ని వివరాలు

వరంగల్, సెప్టెంబరు 10

వరంగలుజిల్లా ములుగు తాలూకా లక్ష్మీదేవిపేట రక్షిత కౌలుదారు తమకు భూసంస్కరణల చట్టంమేరకు లభ్యమైన పట్టా భూములోని మాట్లు (వ్యర్థపు నీటితో తెరి సేద్యం చేసుకోవడంకు వేసుకునే చిన్న కిట్టలు) మరమ్మతు చేసుకుంటున్న సందర్భంలో నిన్న ఉదయం భూస్వామి కాల్పులు జరిపారు. [ఈ వార్త అందినవెంటనే లోగడ ప్రచురించాం—సం.]

భూస్వామి జక్రవర్తిగారికి చెందిన కాలు కిన్నెర వర్కయ్య, భూస్వామి కొడుకు పాపుకొర, బోయిన కనకయ్య అనబడే మయా, కొమరయ్య, చిట్టి వర్కయ్య మొదలగువారు బాకులు, తుపాకులతో వెళ్ళి కౌలుదారును విపరీతంగా బాదారు. మేక వర్కయ్యగారని గురిపెట్టి కాల్చారు. ఫలితంగా శ్రీ వర్కయ్యగారి కాళ్ళలో గుండ్లమూరి కాలుగుండ్లు బలమైన గాయాలు తగిలాయి. వర్కయ్యగారి చేతులకు చిన్నవైన దెబ్బలు తగిలాయి. అనేకమంది గాయపడ్డారు.

సభ విజ్ఞప్తి చేస్తోంది.

కార్యక్రమాన్ని నిర్వహించేందుకు మహాసభలో 10 మంగతో కూడిన ప్రాజెక్టు కార్యవర్గకమిటీ ఎన్నుకోబడింది.

సాయంత్రం బహిరంగసభ జరిగింది. సభలో శ్రీ కొటూరు పరంధామయ్యగారు ప్రసంగించారు.

తెగిపోయిన గ్రామాలు

వెల్లంపల్లి పోస్టాఫీసులో ఉత్తరాల గల్లంతు

మహాశయా!

పెల్లంపల్లి కాలనీ పోస్టాఫీసునుండి ఉత్తరాలు సక్రమంగా బట్వాడా జరుగుటలేదు. ఎన్నిసార్లు డెలివరీ ఉత్తరాలుకూడా గల్లంతు అవుతున్నాయి. కొంతకాలానికి కాలనీకు పనిచేస్తున్న యూనియన్ (బ్రాంచి) పెల్లంపల్లి యూనియన్ కు వ్రాసి ఉత్తరాలుకూడ సక్రమంగా చేరడం లేదు. కరపత్రాలు పంపితే యితర రాజకీయ పార్టీలవారికి స్వతంత్రంగా పోస్టు ఆఫీసువారు అందిస్తున్నారు.

కాబట్టి ప్రభుత్వం యిటువంటి అవకతవక పనులు జరిపే పోస్టల్ ఉద్యోగస్థులపై తగు చర్యలు తీసుకోవాలని కోరుచున్నాను.

ఇట్లు,
వి. రాజేశ్వరరావు,
ఆర్గనైజింగు సెక్రటరీ,
సింగరేణి కాలరీసు వర్కర్సు యూనియన్, కొత్తగూడెం.

కర్నూలు మున్సిపాలిటీ కొత్తసిబ్బంది

మహాశయా!

కర్నూలు మునిసిపాలిటీలో కొత్తగా సిబ్బందిని పెంచేటప్పుడు మునిసిపల్ కార్మిక సంఘం ద్వారా కొత్తకార్మికుల జాబితాను తీసుకోవడం ఆదినుండీ జరుగుతున్న సాంప్రదాయం. కార్మికులు కూడ దాన్ని తమ హక్కుగా భావిస్తూ వచ్చారు. కాని ప్రస్తుతం వుండే హెల్త్ఆఫీసరు హయాములో అలాంటి సాంప్రదాయాన్ని మంటగలపడం కార్మికులకు ఘోరఅన్యాయం చేయడమే అవుతుంది.

ఆదినుండి మునిసిపాలిటీని నమ్మి బ్రతుకుతుండే కార్మికకుటుంబాలవారు చాలమంది వున్నారు. వారికొచ్చేస్వల్ప జీతంతో వారి కుటుంబాలను పోషించుకోలేక అప్పులపాలై నానా అగచాట్లు పడుతున్నారు. అలాంటప్పుడు వారి కుటుంబాలకు ఉద్యోగాలు ఇస్తే కాస్త సర్దుకోవడానికి అవకాశముంటుంది. అలాగాక అనుభవం లేని వారిని పనుల్లో పెట్టుకుంటే పాత కార్మికులకు తీరని అన్యాయం జరుగకలదు. కాని ఈనాడు చైర్మన్ గారి అనవసరజోక్యం ఫలితంగా మునిసిపల్ హెల్త్ఆఫీసరు కార్మికులకు అన్యాయం తలపెడుతున్నారు. అలా జరిగితే భవిష్యత్తులో కార్మికులు తమహక్కులను సాధించుకోవడానికి పోరాటంలోకి దిగవలసి వస్తుంది. కాబట్టి పై అధికారులు కలుగజేసుకొని కొత్తసిబ్బంది నియామకంలో తగవురాకుండా పరిష్కరించాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

ఇట్లు,
బి. యస్. రామారావు,
కార్యదర్శి, పట్టణ మునిసిపల్ వర్కర్సుయూనియన్, కర్నూలు.

ooooooo

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వశాఖలు

కర్నూలు, సెప్టెంబరు 11

హైద్రాబాదులో ఆంధ్ర-హైద్రాబాదు మంత్రులసమావేశంలో జరిగిన నిర్ణయాల ననుసరించి ఆంధ్రప్రదేశ్ కి 29 మంది డిప్యూటీ సెంటర్ అధికారులు, కొన్నిమంది తోడ్ ఇండస్ట్రీస్ వుంటారు. సెక్రటేరియట్ స్థాయిలో 13 శాఖలుంటాయి.

13 శాఖలు క్రింది విధంగా వుంటాయి: (1) జనరల్ అడ్మినిస్ట్రేషన్ - శాసనసభ, పబ్లిక్ సర్వీస్ కమిషన్ కూడా దీనిలోనే వస్తాయి. (2) హోమ్ - పోలీసు కమిషనరు (3) రెవెన్యూ - రిజిస్ట్రేషన్, ఎక్సైజు (4) వ్యవసాయం - ఆహారం (5) ప్లానింగ్, అభివృద్ధి (6) ఫైనాన్స్ (7) వ్యాపారశాఖ (8) పబ్లిక్ వర్క్స్ (9) ఆరోగ్యం - వైద్యం (10) స్థానిక స్వపరిపాలన (11) విద్య (12) పరిశ్రమలు, వాణిజ్యం (13) సాంఘిక సంక్షేమం, కార్మికశాఖ - గృహనిర్మాణం, దేవాదాయశాఖలు దీనిలోనే వస్తాయి.

రెవెన్యూబోర్డులో వర్తక పన్నుల శాఖనుకూడా కలుపుతారు. (వి.వి.)

ooooooo

డిసెంబరులో ఐ. ఏ. ఎస్. పరీక్ష

లోకసభలో మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 11

ఐ. ఏ. ఎస. అత్యవసర రిక్రూట్ మెంటు పరీక్ష డిసెంబరు 28వ జరుగుతుందని కేంద్రహోంశాఖమంత్రి శ్రీ జి. బి. పంత్ లోక్ సభలో ప్రకటించారు.

ఇండియాలో అనేక కేంద్రాల్లోనే కాక, లండన్‌లోనూ, విదేశాలలో మరో 21 కేంద్రాలలోనూ ఈ పరీక్ష జరుపదలిచినట్లు ఆయన చెప్పారు. విదేశాలలోనివారు ముఖ్యంగా రాయబార కార్యాలయాలలోనివారు పరీక్షలకు హాజరయ్యేందుకు వీలుగా ఈ ఏర్పాటు చేస్తున్నామన్నారు.

ఈ అత్యవసర రిక్రూట్ మెంటు ద్వారా 155 మందిని, రాష్ట్రాల స్వస్థానులనుంచి ప్రమోట్ చేయడం ద్వారా 250 మందిని ఐ. ఏ. ఎస్. కు తీసుకుంటామన్నారు.

పరీక్షలు డిసెంబరులో జరుపుతున్నట్లు కేంద్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ కూడా నేడు అధికార ప్రకటన జారీ చేసింది.

విజయవాడ మునిసిపాలిటీ

ఈ క్రింది చూపిన ఫారములో విజయవాడలో గ్రుడ్డివారి పాఠశాల, వేమూరి శివరామప్పావు మెమోరియల్ మునిసిపల్ స్కూలులలో ప్రవేశించగోరు 7 నుండి 14 సంవత్సరముల మధ్య వయస్సుగల బాల బాలికల తల్లిదండ్రుల నుండి గాని లేక పోషకులనుండి గాని దరఖాస్తులు కోరబడుచున్నవి. పెట్టిన కాండిన విద్యార్థులకు ఉచిత విద్య, భోజనం, వసతి యివ్వబడును. ఈ క్రింది వారికి దరఖాస్తులు 25-9-56 లోగా గాని అంతకుముందుగా గాని చేరవలెను.

(1) అభ్యర్థి పేరు, (2) వయస్సు, (3) పుట్టినతేదీ, (4) నివాసం (5) తండ్రి లేక గార్డియన్ పేరు (6) తండ్రి లేక గార్డియన్ యొక్క వృత్తి.

(సం) వై. గురురెడ్డి,
కమిషనర్ & స్పెషల్ ఆఫీసర్,
విజయవాడ. 10-9-56.

మీ ప్రమాదము ఏదైనా...
దానినుండి మేము మీకు రక్షణ యిస్తాము!
భారతీయ బీమా వ్యాపారములో మార్గదర్శకులైన న్యూ ఇండియా అష్యూరెన్స్ కంపెనీవారు పూర్వ దేశములన్నిటా గౌరవము, వమ్మకములు పొందేరు. ఓడ మరియు అగ్ని ప్రమాదము మొదలు అపాయము మరియు కన్నపుడొంగతనము వరకు అన్ని విధములైన ప్రమాదములకు వీరు రక్షణ యిస్తారు. మీకు రావలసిన డబ్బు సకాలములో చెల్లిస్తారు మరియు ఎన్నో ఏళ్లనుండి సంపాదించిన అనుభవముతో రక్షణ, సేవలను చేస్తారు.
మీ జెనరల్ ఇన్సూరెన్స్ వ్యవహారములు ఏవైనా వాటిని అన్నిటిని న్యూ ఇండియాతోనే జరపండి.
న్యూ ఇండియా అష్యూరెన్స్ కంపెనీ లిమిటెడ్
మహాత్మా గాంధీ రోడ్,
బొంబాయి

యూనియన్
బైసికిల్ ఉపకరణములు—
దీర్ఘకాలపు మన్నికకూ,
సాఫీ అయిన స్వారీకి
SUR
యూనియన్ వారి ఉపకరణములు మన్నికలు మన్నికలు సాఫీ అయిన స్వారీకి, మీ సైకిలు కొనుగోలు చేసేటప్పుడు యూనియన్ ఉపకరణములనే వాడండి.
SEN-RALEIGH
సెన్ - రాలే
సెన్ ఇండియా లిమిటెడ్.

భారత్ క్రాస్ వర్డ్సు
204 వ వార అన్నుడికేషన్ నెంబర్లు: 1111222222111212
అన్నుడికేషను కమిటీ (1) శ్రీ కె. వి. రమణయ్య బి. ఎ., బి ఇడి. విజయనగరం, (2) శ్రీ వి. కులాయికష్ణ, రేల్వేఆఫీసర్, కెంగానీ, (3) శ్రీ కె. రామచంద్రరావు, మచ్చంట్, కిరాసు, (4) శ్రీ టి. ఆర్. కేశవులు, ఎ. ఎ. టి. యల్, మద్రాసు-2, (5) శ్రీ కె. రాజగోపాలయ్యంగార్, మేనేజరు సి. యస్. వీర్క్స, కడప.
202 వ వార ప్రైయిజ్ డివిడెండ్లు: 1 వది కు 4500/- 2 వది కు 6-4-0 నుండి (కు 25 ల బోనస్) 3 వది కు 1-12-0 నుండి (రూపాయి బోనస్‌తో) 4 వది కు 0-14-0 నుండి
మా తదుపరి బంపర్.
రు. 1,21,000 మద్రాస్ ముగింపు 22-9-56
ప్రతిచోట కలెక్షన్లు, డిపో ఏజెంట్లు కావలెను.
భారత్ బ్రదర్స్ (ప్రైవేట్) లిమిటెడ్, పి. బి. నెం. 2426 మద్రాస్-2

సూయజ్ సమస్యపై ఈజిప్టుకు ఆసియా ప్రజల అండదండలు

నెల్లూరు సభలో పండిట్ సుందరలాల్ ఉద్ఘాటన

నెల్లూరు, సెప్టెంబరు 10

సూయజ్ సమస్యపై కర్నల్ నాజర్ సాగిస్తున్న పోరాటం, సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా ఆసియా ఆఫ్రికా ప్రజలు సాగిస్తున్న పోరాటంలో ఒక భాగమని, నేటి సాయంత్రం ఇక్కడ జరిగిన ఒకబహిరంగసభలో పండిట్ సుందరలాల్ ఉద్ఘాటించారు.

నెల్లూరు పుర మందిరములో శాంతి సంఘ ఆధ్వర్యాన జరిగిన ఈ సభకు శ్రీఖండవల్లి కృష్ణారావుగారు అధ్యక్షత వహించారు. ఆంధ్రరాష్ట్ర శాంతి సంఘప్రధానకార్యదర్శి శ్రీ వై. బాలకోటయ్యగారు పండిట్ సుందరలాల్ జీవిత చరిత్రను సభికులకు తెలియజేశారు.

పిమ్మట పండిట్ సుందరలాల్ ప్రసంగిస్తూ ఇలా అన్నారు.

"ఈ దినం సూయజ్ కాలువ సమస్య ప్రపంచ మానవాళిని కలవరపెడుతూంది. ఈ కాలువ ఎవరిది? దీనిని ఎవ్వరు త్రవ్వారు? ఈ విషయంలో సామ్రాజ్యవాదులు సాగించే ప్రచారం పట్టి తప్పులతడకే అని చెప్పసాహసిస్తున్నాను.

ఈ కాలువను త్రవ్వించివారు తవ్వలేదు. క్రీస్తు పుట్టుకకు 1900 సంవత్సరాల క్రితమే ఈజిప్టు చక్రవర్తి ఆ కాలువను త్రవ్వించాడు. ఆ తర్వాత త్రవ్వించిన కాలువలో పూడిక తీయించారు. అంతమాత్రాన కాలువ వాదిదవుతుందా? ఈజిప్టు భూభాగంలో వున్న కాలువమీద తనకు హక్కుగలదని కాలువ నిర్మాణంలో పెట్టుబడి పెట్టిన ఫ్రాన్సు కాలువ ఈజిప్టుకు మాత్రమే కాక మొత్తం ఆసియా - ఆఫ్రికా ఖండ వాసులందరికీ కూడ ప్రాణప్రదమైనది. అందుచేత కర్నల్ నాజర్ ప్రపంచ ప్రజలందరి, శోనమూ పోరాడుతున్నాడనడం హాస్యాస్పదమే నిజం" (చప్పట్లు).

తర్వాత నాగాప్రాంతంలో తాము స్వయంగా చూచిన విషయాలను పేర్కొంటూ అక్కడ అమెరికా

నాజర్ వైఖరివల్ల విపత్కర పరిస్థితి ఏర్పడిందట

మెంజీస్ కమిటీ సంప్రతింపుల వైఫల్యం గురించి బ్రిటిష్- ఫ్రెంచి ప్రధానుల ప్రకటన

లండన్, సెప్టెంబరు 11

తాము సూచించిన ప్రాతిపదికపై చర్చలకు అధ్యక్షుడు నాజర్ నిరాకరించడం మిక్కిలి "విపత్కరమైన పరిస్థితిని" తెచ్చిపెట్టిందని, బ్రిటిష్, ఫ్రెంచి ప్రధాన మంత్రులు నేడొక ప్రకటనలో తెలిపారు.

నిన్న, నేడు జరిపిన సంభాషణలపై వారు నేడొక సంయుక్త ప్రకటన చేస్తూ, ఇక తీసుకోవలసిన చర్యలను గురించి ఆలోచించామనీ, వాటిపై పూర్తి అంగీకారానికి వచ్చామనీ అన్నారు.

ఫ్రెంచి ప్రధాని పైమోలే, విదేశాంగమంత్రి పినేలు నిన్న లండన్ చేరి వెంటనే బ్రిటిష్ ప్రధానితో డెక్కో చర్చలు జరిపారు. ఆ తర్వాత, కెయిరోనుంచి తిరిగి వచ్చిన మెంజీస్ కూడా ఆ సమాలోచనల్లో పాల్గొన్నారు. వాజర్‌తో తమ రాయబారం ఎలా విఫలమైందీ మెంజీస్ ఈ సమావేశంలో వివరించారట.

నేడు మళ్ళీ వారి సమాలోచనలు కొనసాగాయి. ఆ తర్వాత ఉభయుల ప్రకటన వెలువడింది. అందులో ఇలా వుంది:

"సూయజ్ కాలువ నిర్వహణపై 18 రాజ్యాలు చేసిన సూచన ప్రాతిపదికపై సంప్రతింపులకు అధ్యక్షుడు నాజర్ నిరాకరించడంవల్ల ఏర్పడిన పరిస్థితులగురించి బ్రిటిష్, ఫ్రెంచి ప్రధానులు, విదేశాంగమంత్రులు నిన్నా నేడూ చర్చలు జరిపారు.

ఆస్ట్రేలియా ప్రధాని నాయకత్వంగల పంచసభ్య సంఘం ఈ ప్రతిపాదనలను వివరించడంలో చూపిన చొరవకు, ఓర్పును, పట్టుదలను వారు కొనియాడారు.

మొదటినుంచీ బ్రిటిష్, ఫ్రెంచి ప్రభుత్వాలు ఐ. రా. స. సూత్రాలకు అనుగుణంగా వ్యవహరిస్తున్న విషయాన్ని ప్రధానులు గుర్తు చేస్తున్నారు. అధ్యక్షుడు నాజర్ తనంతటతాను చర్య తీసుకోగానే, వారు అమెరికాతో కలిసి, కాలువలో ఆసక్తిగల దేశాల సమావేశాన్ని పిలిచారు. ప్రపంచ ప్రజలలో అత్యధిక సంఖ్యాకుల సంక్షేమానికి ఏర్పడిన ప్రమాదాన్ని గూర్చి చర్చించాలని ఉద్దేశించారు ఆ సమావేశానికి ఈజిప్ట్‌ను కూడా పిలిచారు.

ఈజిప్ట్ దురదృష్టవశాత్తు ఆ సమావేశానికి రా నిరాకరించినప్పటికీ సమావేశం ఒక పథకాన్ని రూపొందించింది. కాలువను ఉపయోగించేవారిలో నూటికి 90 మందికి ప్రాతినిధ్యం వహించే దేశాలు ఆ పథకాన్ని ఆమోదించాయి. ఆ పథకం అందరికీ న్యాయం చేకూర్చేది. ఈజిప్ట్ సర్వం సహాధికారాన్ని, ప్రయోజనాలను అది దృష్టిలో పెట్టుకున్నది.

ఈ ప్రాతిపదికపై అధ్యక్షుడు నాజర్ సంప్రదించి నిరాకరించడం మిక్కిలి విపత్కర పరిస్థితిని తెచ్చిపెట్టిందని ప్రధానమంత్రులు అంగీకరించారు.

అంతర్జాతీయవ్యవహారాలలో న్యాయ పరిపాలనను నిలబెట్టాలనే బ్రిటిష్-ఫ్రెంచి అభిప్రాయాల ఏకత్వాన్ని ఇటీవలి సంఘటనలు స్పష్టంగా నిరూపించినందుకు, ప్రధాన మంత్రులు సంతోషం కలిగిస్తారు.

తమ సహకారాన్ని అభివృద్ధి చేసుకునేందుకు, అంతర్జాతీయ ఒప్పందాల ప్రకారం సెలకొన్న హక్కులకు-బాధ్యతలకు భంగకరమయ్యే చర్యలను ప్రతిఘటించేందుకు వారు దృఢసంకల్పాన్ని ప్రకటించారు."

చర్యలను గురించి నేడే కామన్సులో ప్రకటన

తాము అంగీకరించిన చర్యలను గురించి బ్రిటిష్ ప్రధాని ఈడెన్ రేపు కామన్స్‌సభలో వివరిస్తారని ఫ్రెంచి ప్రధాని పైమోలే పత్రికా విలేఖరులకు చెప్పారు. రేపుమధ్యాహ్నం పారిస్‌లో ఫ్రెంచిప్రభుత్వం తీర్పుకు

ప్రజాసాక్షి పత్రిక:
సుద్దులూరిచంద్రశేఖరరావు (అధ్యక్షుడు)
కాట్రగడ్డ రాజగోపాలరావు
పేటుబాబు బలరామమూర్తి
పబ్లిషర్, ప్రింటర్ & పబ్లిషర్
కాట్రగడ్డ రాజగోపాలరావు
స్వతంత్రఆర్ట్ప్రింటర్స్-విజయవాడ-2

వాల్తేరు - హైద్రాబాద్‌ల మధ్య ఎక్స్‌ప్రెస్ రైలు

నవంబరు ఒకటినుండి నడిపేందుకు ఆలోచన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 11

వాల్తేరు హైద్రాబాద్‌ల మధ్య ఒక ఎక్స్‌ప్రెస్ రైలును కొత్తగా ప్రవేశపెట్టే విషయాన్ని ప్రభుత్వం ఆలోచించుతున్నదని నేడు వైద్య మంత్రి శ్రీ బాబూ జగజీవన్ రామ్ రాజ్యసభలో శ్రీ కొమ్మారెడ్డి సూర్యనారాయణగారి ప్రశ్నకు సమాధానంగా తెలియజేశారు.

కొత్త ఎక్స్‌ప్రెస్ రైలును నవంబరు ఒకటవ తేదీనుండి ప్రవేశపెడతారా అని ప్రశ్నించగా శ్రీ శాస్త్రి యిలా అన్నారు:

నవంబరు ఒకటినుండి ప్రారంభించడం సాధ్యపడుతుందో లేదో చెప్పలేను. కాని ప్రస్తుతం అమలులో వున్న హైద్రాబాద్ - బెజవాడ గ్రేలును, బెజవాడ - వాల్తేరు రైలును కలిపివేయడానికి వీలుందేమో పరిశీలిస్తాం. ఈవిషయంపై కొన్నిసూచనలుచేస్తూ హైద్రాబాద్ ముఖ్యమంత్రి కూడా ఒక లేఖవ్రాశారు. వాటన్నింటినీ పరిశీలిస్తున్నాం. ఈవిషయమై త్వరలోనే ఒక నిర్ణయాన్ని తీసుకోవడం సాధ్యమని ఆశిస్తున్నాను.

నాగపూర్‌లో ఆయిలక్షల రూపాయల ఖర్చుతో నిర్మించిన ధర్మశాలకు మంగళవారంనాడు రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ ప్రారంభోత్సవం జరిపారు.

నేతాజీ మరణ విచారణ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 12

నిన్న పార్లమెంటు ఉభయసభలకు నేతాజీ మరణ విచారణకు సంబంధించి ప్రధాని ప్రకటన చదువుతూ ఇలా ప్రకటించారు.

(ప్రకటనలోని ఆంగ్ల భాగాలను నిన్న పత్రికలలోనే ఇచ్చాము—సం.) నివేదికను పూర్తిగా పరిశీలించేందుకు శ్రీ సురేష్ చంద్రబోస్ కలకత్తా వెళ్లారు. నివేదికపై తన దృక్పథాన్ని వ్రాయడానికి శ్రీ బోస్‌కు ఒక వారం రోజులు అవకాశం యివ్వబడింది. కాని ఆయన తన దృక్పథాన్ని వ్రాయకపోగా, తన నివేదికను గాని పంపలేదు. ఆయన ఈ నివేదికపై సంతకం చేయకపోవడం దురదృష్టకరం. ఆయన ఏ కారణంచేత సంతకం పెట్టలేదో నేను చెప్పలేను. ఆయన ఈ నివేదికతో అంగీకరిస్తున్నాడో లేదో కూడా చెప్పలేను.

శ్రీ సురేష్ చంద్రబోస్‌ను కలవమని కోరి మాట్లాడవలసిందిగా డాక్టరు బి. సి. రాయ్‌ని కోరాను. నేరే నివేదికను తయారుచేస్తే దానిని ప్రభుత్వం తన తరఫున ప్రకటించగలదని డాక్టర్ రాయ్ శ్రీ బోస్‌కు సూచించారు. పరిస్థితులన్నింటిలో ప్రధాని యిస్తానని శ్రీ బోస్ చెప్పారు. కాని ఎంతకాలంచేచివున్నా ఆయనవద్దనుండి నివేదిక రాలేదు. నివేదికను త్వరగా ప్రకటించాలని ప్రభుత్వం ఆరుద్దాపడుతున్నది. అందువలన ఈ సమావేశంలోనే నివేదికను సభవారికి సమర్పిస్తున్నాం.

విచారణ సంఘానికి అన్నివిధాలా సహకారమిచ్చినందుకు జపాన్ ప్రభుత్వానికి శ్రీ నెహ్రూ కృతజ్ఞతను తెలియబుచ్చారు.

జోర్డానులో యంత్రాలను భారతదేశంలో తయారు చేసి ఏర్పాటు : సలహా యివ్వడానికి రష్యా నిపుణుల రాక

న్యూఢిల్లీ, సెప్టెంబరు 11

జోర్డానులో త్రివ్వకానికి కావలసిన యంత్రాలను మన దేశంలోనే తయారు చేసుకొనే విషయంలో సలహా యివ్వడానికి ఈ నెలాఖరున సోవియట్ నిపుణులు దేశం ఇక్కడకు రానున్నది.

మధ్య ప్రదేశ్‌లోని కోర్బా బొగ్గు గని త్రివ్వకం విషయంలో సలహా యివ్వడానికి కూడా ఇదే సమయంలో మరొక సోవియట్ ప్రతినిధి వర్గం రాబోతోంది. భిలాయి ఉక్కు కర్మాగారానికి కోర్బా బొగ్గుగని నుండే బొగ్గు సరఫరా అవుతుంది.

ప్రస్తుతం దేశంలో 3 కోట్ల 70 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి అవుతోంది. ద్వితీయ ప్రణాళికాకాలంలో దీనిని 6 కోట్ల టన్నులకు, తృతీయ ప్రణాళికాకాలంలో 15 కోట్ల టన్నులకు పెంచాలని నిర్ణయించబడిన నేపథ్యంలో బొగ్గుగనులకు కావలసిన యంత్రాలను ఇక్కడే తయారు చేసుకోవడం ఎంతో ముఖ్యమైనవిషయం. బొగ్గు త్రివ్వకం అత్యధికభాగం ప్రభుత్వ రంగంలోనే ఉంటుంది. ముందు ముందు బొగ్గుగనులలో ఎక్కువగా యంత్రాలను ప్రవేశపెడతారు.

ఇప్పుడు మన దేశంలో ఆరు పారిశ్రామిక సంస్థలు బొగ్గుగనుల త్రివ్వకానికి యంత్రాలను తయారు చేస్తున్నాయి. అయితే అవసరమైనయంత్రాలను యితర దేశాలనుండే దిగుమతి చేసుకోవలసి వస్తోంది.

బొగ్గు, నూనె, ఖనిజాలత్రివ్వకానికి స్వదేశీ ప్రణాళికాకాలంలో సుమారు 42 కోట్ల విలువగల యంత్రాలు కావలసి ఉన్నాయని లోక్ సభలో అధికార పూర్వకంగా ఇటీవల ప్రకటించారు. ఇందులో మూడింట రెండు వంతులు బొగ్గు త్రివ్వకం యంత్రాలకే కావాలి.

ఈలోగా సోవియట్ భారీ పరిశ్రమల యంత్రాల నిపుణులు దేశమంతా పర్యటించి ఫిబ్రవరి చేరారు. వీరు ప్రాథమిక నివేదిక తయారు చేస్తున్నారు. ఈ దశలో ఉక్కు, భారీ రసాయన పరిశ్రమల కేంద్రాల స్థాపన గురించి సిఫారసులను యిస్తారు. ఈ కేంద్రాల పరిమాణం, స్థల నిర్ణయం, వ్యయం, అక్కడ నెలకొల్పే యంత్రాల గురించి తెలియజేస్తారు.

దక్షిణ ప్రాంత వైస్రాయిపతిగా వుంటున్న శ్రీ కె యస్. తిమ్మయ్య నూతన ప్రాంత వైస్రాయిపతిగా నియమించబడ్డారు.

సైప్రస్ ప్రజలకు చైనా బాసట

గ్రీకు ప్రతినిధి వర్గానికి చౌ వివరణ

పెకింగ్, సెప్టెంబరు 11

స్వయం నిర్ణయాధికారం కోసమూ, జాతీయ స్వాతంత్ర్యం కోసమూ సైప్రస్ ప్రజలు సాగిస్తున్న పోరాటాన్ని చైనా దేశమంతా బలపరుస్తూందని చైనా ప్రధాని చౌ-ఎన్-లై నేడు స్పష్టంగా తెలిపారు. చైనా సందర్శనకై వచ్చిన గ్రీకు పార్లమెంటు, సాంస్కృతిక ప్రతినిధి వర్గంతో సంభాషణల సందర్భంలో ఆయన ఆ విషయం తెలిపారు.

గ్రీసుకు సైప్రస్ సమస్యా, చైనాకు తైవాన్ సమస్యా ఒక్కటేనంటే అని కూడా చౌ-ఎన్-లై నిరసించారు. ఈసంభాషణలు మూడు గంటలసేపు సాగాయి. చైనా-గ్రీసు పరస్పర సంబంధాల్లోని ప్రధానాంశాలను గురించీ, అంతర్జాతీయ పరిస్థితులను గురించీ ప్రస్తావించారు.

ఇంకా ఇలా అన్నారు:

"మన రెండు దేశాలూ కూడా వలస పాలనకు గురి అయినవే. పదకుటి ఆసియాలో ఉద్రిక్తతను రెచ్చగొట్టేందుకు వలస రాజ్యాలు సైప్రస్‌లో తమ సైనిక స్థావరాలను నిర్మించుకొంటూ వుండడం నిరాకరణీయం."

సూయజ్ సమస్య సందర్భంలో గ్రీకు ప్రజలు ఈజిప్ట్ పక్షం వహించినందుకు వారిని అభినందించారు.

చైనా ప్రభుత్వపు శాంతి విధానాలను ఆర్థంచేసుకొని అమెరికా ప్రభుత్వం సహకారక చూపకలిగితే చైనా, అమెరికా పరస్పర సంబంధాలు బాగుపడ గలవని ఆయన అన్నారు.

గ్రీకు ప్రతినిధి వర్గంలో ఆరుగురు మాజీమంత్రులూ, ఇంకా మరికొంతమంది ప్రముఖులూ ఉన్నారు.

తూర్పు పాకిస్థాన్ నుండి వచ్చిన కాందిశీకుల పునరావాసానికి కేంద్ర ప్రభుత్వం 16 కోట్ల 89 లక్షల రూపాయలను కేటాయించింది.

సోవియట్‌తో సంప్రతింపులకు జపాన్ ప్రధాని

మాస్కో వెళ్లేందుకు నిర్ణయం

పెకింగ్, సెప్టెంబరు 11

సోవియట్-జపాను శాంతిసంధి గురించి మాస్కోలో సంప్రతింపులను కొనసాగించేందుకు ప్రధాని ఇచిరో హాతోయామాను మాస్కో పంపాలని జపాను మంత్రివర్గం నిర్ణయించిందని బీజింగ్ రేడియో వార్త.

జపాను విదేశాంగమంత్రి మామోరు షిగెమిట్సు ఈ సంప్రతింపులను కొనసాగించే కంటే మాస్కోలో ప్రారంభించాలని అభిప్రాయపడినారు. రెండవ ప్రపంచ యుద్ధానంతరం సోవియట్ పరమయిన దీవులను గురించి అభిప్రాయభేదాలు ఏర్పడడమూ, అంతకంటే మూలమైన సమస్యపై లండను సమావేశం తటస్థపడడంతో ఆ సంప్రతింపులు ఆగిపోయిన విషయం పాఠకులకు తెలిసినదే.

ఈ సంప్రతింపులను తిరిగి ప్రారంభించనున్నారు.

జపాను మంత్రివర్గం ఈ విషయమై చర్చించినప్పుడు, తాను స్వయంగా ఈ సంప్రతింపులను నడపుతానని ప్రధాని హాతోయామా సూచించారు.

అంతేకాకుండా ప్రదేశాలకు చెందిన సమస్యలను ప్రస్తుతానికి వాయిదా వేయాలనీ, సోవియట్‌తో ముందు శాంతి సంధి కుదుర్చుకొని, రాజ్య సంబంధాలను నెలకొల్పుకోవాలనీ కూడా ఆయన సూచించారు. సోవియట్‌లో ఇంకా నిర్బంధంలో వున్న జపానీయులను విడుదల చేయడమూ, ఇటీవల జరిగిన సోవియట్ - జపాను మత్స్య పరిశ్రమ ఒడంబడికను ఖాయం చేయడమూ, ఐ. రా. స. సభ్యత్వానికి జపాను దరఖాస్తును బలపరచడమూ సోవియట్ చేయవలసిన పనులని కూడా హాతోయామా తన పథకంలో పేర్కొన్నారని తెలుస్తుంది. మంత్రివర్గం ఈ పథకాన్ని కూడా ఆమోదించింది.

ఈ పథకాన్ని గురించి సోవియట్ ప్రభుత్వపు అభిప్రాయాన్ని ముందుగా తెలుసుకొనేందుకు మనిచి మాట్సుమోటోను మాస్కో పంపాలనికూడా జపాను మంత్రివర్గం నిర్ణయించింది.

మాట్సుమోటో మాస్కోకు విమానంలో బయలుదేరారని టోకియో రేడియో తెలిపింది. హాతోయామా పథకాన్ని వివరిస్తూ బుల్గానిన్‌కి ఆయన ఒక లేఖ తీసుకు వెళ్తున్నారు. స్వయంగావచ్చి సంప్రతింపులు జరిపేందుకు తాను సిద్ధంగా ఉన్నానని హాతోయామా ఆ లేఖలో తెలిపారు.

కేరళలో ఒక గ్రామీణ విద్యార్థులకు పెలకొల్పబడ్డ విద్యాలయాన్ని కేంద్ర భారత ప్రభుత్వం తన సంస్థితను ప్రకటించింది.

ప్రస్తుతమైన సంగతి గింజలో తయారు చేయబడిన రుచి, సువాసనను పేడుకొంటిన అనేకమంచిచే వాడబడుతున్న

జయా కాఫీ పౌడరునే వాడండి!

దొరుకు చోటు: చాన్డా విల్సర్స్ రోడ్, గాంధీనగరం, విజయవాడ - 2

ఆంధ్ర ప్రభుత్వప్రెస్, కర్నూలు
ప్రకటన

26.9.1956 లోగానాని అంతకు ముందుగానాని చేరునట్లు, యీ క్రింది అర్హతలు కలిగి అనుభవమున్న తెలుగు కంపోజిటర్లనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.

అర్హతలు: లోయర్ మరియు అప్పర్ తెలుగు కేసులు ఒకే సెట్ నుండి బాగా చేయగలిగిన తెలుగు కంపోజిటర్లయివుండాలి. డిస్ట్రిబ్యూషన్‌తో సహా గంటకు సగటున 8.0 కరక్టెడ్ యస్సల స్పీడింగ్ స్పీడు వుండాలి.

వయస్సు:- 1-10-1956 నాటికి 30 మించి వుండాలి.

జీతపుస్కేలు:- నెలకి మామూలు అలవెన్సులుగా కరు 40-2-60-3-75.

ట్రయిల్ పరీక్షలకు పిలువబడినవారి స్వంత ఖర్చుపై కర్నూలుకు రావలయును.

సూపరిండెంటు.

స్పోర్టింగ్‌క్లబ్, నూజివీడు
ఆల్ ఇండియా
చెడుగుడు పోటీ పందెములు

సెమి ఫైనల్సునుండి లీగవుటు చేసినప్పుడు ఆడించబడును.

టీము కు 6 గురు ఆటగాండ్రు.

ప్రారంభము 5-10-56, అప్లికేషన్లు 25-9-56 నాటికి ఈ దిగువ అడ్రసుకు చేరవలెను. ఈ పందెములో గెలుపొందినవారికి రు. 500/- విలువ గల శోలింగు కప్పు, రు. 250/- విలువగల రజితపాత్రలు, ఓడినవారికి రు. 150/- విలువ గల రజిత పాత్రలు మాత్రమే బహూకరించబడును.

ప్రవేశరుసుం: గ్రామంలోనివారికి మరి బయటివారికి రు 12/-

భోజనము, నివాస వసతులు ఉచితము.

ఐ. వి. చలపతిరావు, కార్యదర్శి, స్పోర్టింగ్‌క్లబ్, నూజివీడు, కృష్ణాజిల్లా.

రాష్ట్రాల పునర్నిర్మాణ పథకానికి పార్లమెంటు ఉభయసభల ఆమోదం

రాజ్యసభలో కూడా రాజ్యాంగ సవరణ బిల్లుకు ఏకగ్రీవ అంగీకారం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 11

రాజ్యాంగ సవరణబిల్లును రాజ్యసభ కూడా నేడు ఆమోదించడంతో రాష్ట్రాల పునర్నిర్మాణ పథకానికి పార్లమెంటు ఆమోదముద్ర పడింది.

రాష్ట్రాల పునర్నిర్మాణాన్ని అమలుపర్చడానికి వీలుగా ప్రవేశపెట్టబడిన రాజ్యాంగ సవరణ బిల్లును ఇంతకుముందే లోక్‌సభ ఆమోదించింది.

ఈవేళ రాజ్యసభలో బిల్లు తృతీయ పఠనం 157 వోట్లతో ఆమోదించబడింది. వ్యతిరేకంగా ఎవ్వరూ ఓటు చేయలేదు. అయితే ఒకప్పుడు చెందిన డెమోక్రాటిక్ సభ్యుడు ఒకరూ, బీహార్‌కు చెందిన జార్ఖండ్ పార్టీకి చెందిన మరొక సభ్యుడూ తటస్థంగా వున్నారు.

బొంబాయితోకూడినమహారాష్ట్ర, ప్రత్యేక మహాగుజరాత్ రాష్ట్రాల నిర్మాణానికి కమ్యూనిస్టుపార్టీ తుది పారిజక సవరణద్వారా యత్నించి విఫలమైంది.

బిల్లును పార్లమెంటు ఉభయ సభలూ ఆమోదించాయి గా బిల్లు రాష్ట్రపతి ఆమోదముద్రపడగానే శాసనమవుతుంది.

బిల్లు తృతీయ పఠనం సంబంధంలో చర్చకు దేశవ్యవహారాలమంత్రి పండిత్ పంత్ సమాధానం చెపుతూ భారతదేశంలో పాలనాప్రాంతాలను క్రమబద్ధం చేసేందుకే ఈబిల్లు ప్రవేశపెట్టబడిందన్నారు. రాష్ట్రాల పునర్నిర్మాణ వ్యవహారం సవ్యంగా జరిగిపోయిందనీ, దీనిని యావద్దేశం ఆమోదించినదని తాను విశ్వసించుతున్నానని చెప్పారు.

ఈ బిల్లును తయారుచేసి పార్లమెంటు ఆమోదానికి ప్రవేశపెట్టేసందర్భంలో అన్ని దశల్లోనూ ప్రభుత్వం ప్రజాతంత్ర పద్ధతులను అనుసరించినదని శ్రీ పంత్ అన్నారు. అనేక కష్టాలను, చిక్కులను ఎదుర్కొనవలసి వచ్చినప్పటికీ ఈ వ్యవహారంలో ప్రభుత్వం ఏ సందర్భంలోనూ నిరుత్సాహపడలేదన్నారు.

రాష్ట్రాల పునర్నిర్మాణం పూర్తి అయినతరువాత దేశంలో 14 రాష్ట్రాలు ఏర్పడతాయనీ, దేశంలోని మొత్తం జనాభాలో నూటికి 98 మంది ఈ రాష్ట్రాల్లో వుంటారని పండిత్ పంత్ వివరించారు.

బొంబాయినగర భవిష్యత్తును నిర్ణయించడంలో అనేక కష్టాలను ఎదుర్కొనవలసివచ్చినప్పటికీ చివరికి పార్లమెంటు చక్కటి పరిష్కారమార్గాన్ని కనుగొన్నదని శ్రీ పంత్ ప్రకటించారు. ఇది మన పార్లమెంటు సాధించిన అఖండ విజయమని ఆయన పేర్కొన్నారు.

ప్రజాసోషలిస్టుపార్టీ అభ్యర్థులజాబితా

నవంబరు 15 కు ప్రకటించబడుతుందట

భోపాల్, సెప్టెంబరు 11

వచ్చే జనరల్ ఎన్నికల్లో తమ పార్టీ తరఫున పోటీచేసే అభ్యర్థుల జాబితాను ప్రజాసోషలిస్టుపార్టీ పార్లమెంటరీబోర్డు నవంబరు 15వ తేదీకల్లా ప్రకటిస్తుందని ఇక్కడ ఆ పార్టీ కార్యాలయం వారు ప్రకటించారు.

మిర్జా గాలిబ్ నివసించిన ఇల్లు

జాతీయ భవనంగా భద్రపరచడానికి ప్రభుత్వ ఆలోచన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 11

ప్రఖ్యాత ఉర్దూ కవి మిర్జా గాలిబ్ ఢిల్లీలో నివసించిన ఇంటిని భద్రపరచి, దీనిని జాతీయ ఉపయోగిస్తే బాగుంటుందనే విషయాన్ని గురించి ప్రభుత్వం ప్రస్తుతం ఆలోచించుతున్నదని నేడు విద్యాశాఖ డిప్యూటీమంత్రి డాక్టర్ మక్సూద్ హుసేన్ లోక్‌సభలో శ్రీ కె. రామారావు ప్రశ్నకు సమాధానంగా తెలియజేశారు.

రైల్వే పుస్తకశాలల్లో అమ్మదగు గ్రంథాలు

ప్రయాణీకులు సూచించేందుకు అవకాశంకల్పించబడుతుందట

న్యూఢిల్లీ, సెప్టెంబరు 11

రైల్వే పుస్తకశాలలో ఏ ఏ పుస్తకాలు అమ్మితే బాగుంటుందో రైల్వే ప్రయాణీకులు సూచించేందుకు అవకాశాన్ని కల్పిస్తారని తెలుస్తోంది.

అన్ని రైల్వే పుస్తకశాలల్లోనూ "సూచనల పుస్తకాన్ని" ఆర్డరుపెట్టాలని రైల్వేశాఖ పుస్తకశాలలను కోరుతోంది. ఆ పుస్తకంలో ప్రయాణీకులు తమ సూచనలను తెలుపుతూ వ్రాయవచ్చును. ప్రయాణీకుల అభిప్రాయాలను రైల్వే అధికారులూ, పుస్తకశాలలను నిర్వహించేవారూ దృష్టిలో తీసుకొంటారు.

మొత్తం దేశంలో నేడు 349 రైల్వే పుస్తకశాలలున్నాయి.

బొంబాయి ద్విభాషా రాష్ట్రాన్ని 14 జిల్లాలుగా విభజించడానికి నిర్ణయించారు.

వచ్చే జనరల్ ఎన్నికలకు తమిళనాడ్‌లో కాంగ్రెసు అభ్యర్థులను నిర్ణయించేందుకు సెప్టెంబరు 20 న తమిళనాడు కాంగ్రెసు పార్లమెంటరీబోర్డు సమావేశ మవుతుంది.

ఈ దిగువ కేంద్రాలలో

విజయవాడ	రామాటాకీస్
విజయనగరం	మినర్వా
విశాఖపట్నం	ప్రభాత్
రాజమండ్రి	శ్యామలా
శ్రీకాకుళం	రామకృష్ణా
అమలాపురం	శ్రీకృష్ణా
భీమవరం	వెల్‌కం
నెల్లూరు	వెంకటేశ్వర
గుంటూరు	ఆనంద్ మహల్
తెనాలి	గెయిటీ
బందరు	దుర్గామహల్
గుడివాడ	గౌరీశంకర్
నిడదవోలు	వీరభద్ర
చీరాల	సత్యనారాయణ
కర్నూలు	రాధాకృష్ణ
బళ్లారి	రాయల్
నంద్యాల	నేషనల్
సికింద్రాబాద్	పారడైజ్
హైదరాబాద్	సాగర్
వరంగల్	రాజరాజేశ్వరి
బెంగుళూరు	గీతా
	మినర్వా
	ఒపేరా
మైసూరు	చాముండేశ్వరి
కోలార్	వెంకటేశ్వర

12-9-56 నుండి
ఏలూరు షా మహల్

14-9-56 నుండి
కాకినాడ శ్రీ లక్ష్మి